# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 02 కృష్ణా/విజయవాడ ఫిబ్రవరి - 2023 పేజీలు - 36 రూ.20.00


## నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు




## పాత పెన్షన్ సాధించేదాకా పోరాటం ఆగదు


విద్యాశాఖమంత్రితో సమస్యలపై చర్చిస్తున్న యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు


విద్యాశాఖ కార్యదర్శికి యుటియఫ్, పిడిఎఫ్ ప్రాతినిధ్యం


విద్యాశాఖ మంత్రితో చర్చలలో యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం


ఇ.హెచ్.ఎస్. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


విద్యాశాఖ కమీషనర్‌కి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం


యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో మైనేని వర్ధంతి

## పిడిఎఫ్ అభ్యర్థులు మద్ధతుగా సంఘీభావ సభ


యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్


అభివాదం తెలుపుతున్న ప్రజా సంఘాలు


కె.ఎస్.లక్ష్మణరావు


వి.బాలసుబ్రహ్మణ్యం

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**పి.బాబురెడ్డి**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
కె.సంజీవరెడ్డి
కె.వెంకటేశ్వర్లు
ఎం. లలితశ్రీ


## ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| జాతీయం - అంతర్జాతీయం | - | 04 |
| ధర్మస్థలిలో సంకల్ప దీక్ష | - | 05 |
| విద్యార్థుల అభ్యసన స్థాయిల్లో క్షీణత | - | 07 |
| సత్యం కోసం నిలబడటం ... | - | 09 |
| పదోన్నతులు - రిజర్వేషన్లు | - | 10 |
| ఇది ప్రచారార్భాట బడ్జెట్ | - | 11 |
| రిసెర్చ్ & డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఏది? | - | 13 |
| ప్రశ్నోత్తరాలు | - | 15 |
| డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కౌన్సిల్ | - | 16 |
| బడిబయట పాఠాలు | - | 17 |
| ఉద్యమ అభ్యర్థులనే శాసనమండలికి పంపిద్దాం... | - | 18 |
| తూర్పుగోదావరి జిల్లా కౌన్సిల్ | - | 20 |
| పశ్చిమగోదావరి జిల్లా కౌన్సిల్ | - | 21 |
| ఎన్‌టిఆర్ జిల్లా కౌన్సిల్ | - | 22 |
| కృష్ణా జిల్లా కౌన్సిల్ | - | 23 |
| జిల్లా కేంద్రాలలో సంకల్ప దీక్షలు | - | 24 |
| సిపిఎస్ రద్దుకై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన... | - | 28 |
| సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు | - | 29 |
| సదస్సులు - సమావేశలు | - | 31 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - | 33 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : | ` 850-00 |
| 2 సం॥ చందా | : | ` 375-00 |
| సం॥ చందా | : | ` 200-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఎమ్మెల్సీలుగా ఎవరిని ఎన్నుకుందాం?

రాష్ట్ర శాసనమండలికి మార్చి నెలలో రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాలకు, మూడు పట్టభద్రుల నియోజక వర్గాలకు మొత్తంగా 5 నియోజక వర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్, పశ్చిమ రాయలసీమ (కడప,కర్నూలు,అనంతపురం) ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ) గ్రాడ్యుయేట్ నియోజక వర్గానికి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికలలో రాజకీయ పార్టీల నుండి, స్వతంత్రులుగాను అనేకమంది పోటీ చేసే అవకాశం ఉంది. వీరిలో ఎవరిని శాసనమండలికి పంపితే ఉద్యోగ, ఉపాధ్యాయ, ఇతర వర్గాల సమస్యలపై గళమెత్తుతారనేది ఇప్పుడు జరుగుతున్న చర్చ.

అసలు శాసనమండలి సభ్యుల పని ఏంటి? ఉపాధ్యాయ, ఉద్యోగ, సమాజంలోని ఇతర వర్గాల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావన చేయటం, ప్రభుత్వాన్ని నిలదీయటం, బయట జరిగే న్యాయపరమైన పోరాటాలలో పాల్గొనటం, మద్దతు తెలియజేయడం, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను అర్థం చేసుకోవటం, విశ్లేషణ చేయడం, వారికి అండగా నిలబడటం వాటి పరిష్కారం కోసం కృషి చేయటం ఇది శాసనమండలి సభ్యులు చేయవలసిన పని. ఈ కర్తవ్యాన్ని సక్రమంగా నెరవేర్చ గలిగిన అభ్యర్థులను శాసనమండలికి పంపితే సమస్యలు కొంతమేరకైనా పరిష్కారం అవుతాయి.

ఎమ్మెల్సీ పదవి అలంకారప్రాయంగానో, పైరవీలకోసమో ఉపయోగించే వ్యక్తుల వలన ఏం ప్రయోజనం ఒనగూరుతుందో ఆలోచించుకోవాలి.

ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ ప్రయోజనాలను కాలరాస్తున్నది. ఎటువంటి ఆర్థిక ప్రయోజనాలు లేవు. తీవ్రమైన ఒత్తిళ్ళు, ప్రశ్నించేవారిని అణిచివేయాలనే ప్రయత్నం తప్ప సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదు. పిఆర్‌సిలో కోతలు, డిఏలు లేవు. పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు సరెండర్ లీవుల మంజూరు ఊసేలేదు. రిటైరైన వారికి పదవీ విరమణ సౌకర్యాలు ఎప్పటికి అందుతాయో తెలియని అనిశ్చితి.

సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీ నిలబెట్టుకోకపోగా జిపిఎస్ పేరుతో మరొక రూపంలో సిపిఎస్ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. చివరకు జీతాలు కూడా ఒకటవ తారీఖున చెల్లించలేని దుస్థితికి తీసుకువచ్చారు. 30వేల పదోన్నతులు ఇస్తామని 3వేలకు కుదించారు. విద్యా రంగంలో అస్తవ్యస్తమైన పరిస్థితి. బడుల విలీనంతో ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యం అయిపోయింది. పాఠశాల గ్రాంట్లు ఇవ్వడంలేదు. యాప్‌ల భారం నానాటికి పెరిగిపోతోంది.

ఇలాంటి పరిస్థితులలో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక వాణిని శాసనమండలిలో వినిపించగలిగిన, వారి సమస్యలను అండగా నిలబడగలిగిన వ్యక్తులను శాసన మండలికి పంపించవలసిన ఆవశ్యకత ఉంది. ఈ కోవలోనే పనిచేస్తున్న ఎమ్మెల్సీలు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు.

శాసనమండలి పునరుద్ధరించబడిన తరువాత ఎమ్మెల్సీలుగా ఎన్నికైన చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, ప్రొ॥ కె.నాగేశ్వర్, జార్జి విక్టర్, ఎం.వి.ఎస్.శర్మ, వి.బాలసుబ్రహ్మణ్యం, కె.యస్.లక్ష్మణ రావు, బొడ్డు నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులు రెడ్డి, రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ప్రజల గొంతును శాసన మండలిలో వినిపించారు, విన్పిస్తున్నారు. నీతి నిజాయితీలతో, మచ్చలేని నేతలుగా పేరు తెచ్చుకున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంగా ఉంటూ అన్ని వర్గాల సమస్యలపై శాసనమండలి లోపల, బయట పోరాడుతున్నారు. అటువంటి వ్యక్తులనే యుటియఫ్ బలపరిచింది.

ఇప్పుడు ఆలోచించాల్సింది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పట్టభద్రులు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ప్రయోజనాలను వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి నిరసన తెలిపే అవకాశం వచ్చింది. ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలని, వ్యతిరేకత తెలియజేయవలసిన అవసరం వుంది.

ప్రస్తుతం తూర్పురాలయసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పొక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీగా మీగడ వెంకటేశ్వరరెడ్డి, పశ్చిమ రాయలసీమ నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోతుల నాగరాజు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా కె.రమాప్రభలను యుటియఫ్ బలపరుస్తోంది.

ఉపాధ్యాయ, అధ్యాపక, పట్టభద్రులందరు ఆలోచించి ఈ అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**




### పెన్షన్ సంస్కరణలను నిరసిస్తూ ఫ్రాన్స్‌లో భారీ ప్రదర్శన

వివాదాస్పద పెన్షన్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ ఫ్రాన్స్‌లో ప్రజలు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. 25 లక్షల మందికి పైగా ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గన్నట్లు ఫ్రెంచ్ ట్రేడ్ యూనియన్ పేర్కొంది. దేశవ్యాప్తంగా 1.27 మిలియన్ ప్రజలు వీధుల్లో ప్రదర్శన చేపట్టినట్లు ఫ్రెంచ్ అంతర్గత మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఫిబ్రవరి 7, 11 తేదీల్లో కూడా ఆందోళనలు చేపట్టాలని ఫ్రెంచ్ యూనియన్స్ పిలుపునిచ్చాయి. ఈ వివాదాస్పద సంస్కరణ పదవీ విరమణ వయస్సు క్రమంగా ఏడాదికి మూడు నెలలు పెంచుతుంది. దీంతో 2030 నాటికి పదవీవిరమణ వయస్సు 62 ఏళ్ల నుండి 64కి చేరుతుంది.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ప్రవేశపెట్టిన వివాదాస్పద పెన్షన్ సంస్కరణలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

### బ్రిటన్ లో వైద్యకార్మికుల భారీ నిరసన ప్రదర్శన

జాతీయ వైద్య సేవలు (ఎన్‌హెచ్‌ఎస్)కి చెందిన వేలాది మంది కార్మికులు సుమారు పదివేల మందికి పైగా నర్సులు, అంబులెన్స్ డ్రైవర్లు వాకౌట్ చేశారు. తమ వేతనాలు పెంచాలంటూ గతేడాది నుండి నర్సులు, అంబులెన్స్ డ్రైవర్లు విడివిడిగా సమ్మె చేపడుతున్నారు. నర్సులు, అంబులెన్స్ డ్రైవర్లు సంయుక్తంగా చేపట్టిన నిరసన ప్రదర్శన ఎన్‌హెచ్‌ఎస్ 75 ఏళ్ల చరిత్రలోనే అతిపెద్దది కావడం గమనార్హం. ఈ దశాబ్దంలోనే అతిపెద్ద వాకౌట్, సమ్మెలతో బ్రిటన్ అట్టుడుకుతోంది.

### మెరుగైన వేతనం కోసం బ్రిటన్‌లో సమ్మె బాట పట్టిన టీచర్లు, నర్సులు

బ్రిటన్‌లో ఉపాధ్యాయులు, నర్సులు సమ్మె బాట పట్టారు. జీవన వ్యయ సంక్షోభం, వేతనాల వివాదాల నేపథ్యంలో ఈ సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. గతేడాది బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో పెరిగింది. నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచిక (సిపిఐ) 10.7 శాతానికి పెరిగింది. అయితే నర్సులకు మెరుగైన వేతనం అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. నర్సుల జీతాలు 2010లో కన్నా 20 శాతం తక్కువగా ఉన్నాయి.సమ్మెల ప్రత్యక్ష , పరోక్ష వ్యయం 2023 జనవరి ఎనిమిదినెలల కాలంలో సుమారు 1.7 బిలియన్ పౌండ్లుగా అంచనా వేస్తున్నట్లు ఎకనామిక్స్ అండ్ బిజినెస్ రీసెర్చ్‌కి చెందిన ఆర్థికవేత్త కార్ల్ థాంప్సన్ పేర్కొన్నారు.

### భారీగా పెరిగిన 71మంది ఎంపిల ఆస్తులు - ఏడిఆర్ నివేదిక

2009 తర్వాత ఎంపీగా గెలిచినవారిలో 71 మంది ఆస్తులు, సంపదను పెద్ద మొత్తంలో పోగేసుకున్నారని'అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. ఆస్తుల్లో సగటు పెరుగుదల 286శాతముందని నివేదిక పేర్కొంది. ఆస్తులు భారీ ఎత్తున పెంచుకున్న వారిలో బీజేపీ ఎంపీలు రమేశ్ చందప్ప, పి.సి.మోహన్ మొదటి, రెండు స్థానాల్లో ఉన్నారని నివేదిక పేర్కొంది. రమేశ్ చందప్ప ఆస్తులు 2009లో రూ.1.18కోట్లు. 2014నాటికి రూ.8.94 కోట్లు కాగా, 2019నాటికి తన ఆస్తులు రూ.50.14కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఈ గణాంకాల ప్రకారం ఆయన ఆస్తుల్లో పెరుగుదల 4189శాతముందని నివేదిక విశ్లేషించింది.

ఇలా 71మంది ఎంపీల ఆస్తుల్లో సగటు పెరుగుదల 286శాతముందని ఏడీఆర్ విశ్లేషించింది.

### బిబిసి డాక్యుమెంటరీ పై నిషేధం పౌర హక్కులను కాలరాయడమే



ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

బిబిసి డాక్యుమెంటరీపై మోడీ సర్కార్ నిషేధం విధించటాన్ని భారత్‌కు చెందిన 500మందికి పైగా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు తీవ్రంగా ఖండించారు. మోడీ సర్కార్ తీరు పౌర హక్కులను కాలరాస్తోందని, భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను దెబ్బతీస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్ అల్లర్ల ఘటనకు ప్రధాన బాధ్యుడు ఆనాటి రాష్ట్ర సిఎంగా ఉన్న నరేంద్రమోడీ.. అని బిబిసి డాక్యుమెంటరీ విశ్లేషించింది. రెండు భాగాలుగా ఈ డాక్యుమెంటరీ రూపొందగా, వీటి ప్రసారాలు భారత్‌లో మోడీ సర్కార్ నిషేధించింది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ తీరును విమర్శిస్తూ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు. డాక్యుమెంటరీ ప్రదర్శనను అడ్డుకునేందుకు పలు విశ్వవిద్యాలయాల యాజమాన్యం తీసుకున్న నిర్ణయం కూడా సరైంది కాదు. ఇది విద్యా స్వేచ్ఛ సూత్రాలను ఉల్లంఘిస్తోంది. సామాజిక, రాజకీయ సమస్యలపై బహిరంగ చర్చలను వర్సిటీలు ప్రోత్సహించాలి. ప్రజాస్వామ్య సమాజం సక్రమంగా పనిచేయడానికి ఇలాంటి చర్చలు చాలా కీలకం. యూనివర్సిటీలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నందున అభిప్రాయాల వ్యక్తీకరణను అడ్డుకోవటం ఆమోదయోగ్యం కాదని ప్రకటన చేసారు.

### భారత్ బడ్జెట్ ద్రవ్యలోటు 17.55 లక్షల కోట్లు – ఆదాయ లోటు రూ.11.1 లక్షలకోట్లు

కేంద్ర ఖజానా భారీ లోటుతో కొనసాగుతోంది. ముగుస్తున్న 2022–23 ఆర్థిక సంవత్సరంతోపాటు రానున్న ఆర్థిక సంవత్సరం లో కూడా లోటు కష్టాలు తప్పడం లేదు. బడ్జెట్ ప్రతిపాదనలకు మించి లోటు నమోదవుతున్నట్లు లెక్కల్లో తేలింది. తాజాగా కేంద్ర బడ్జెట్ ప్రతిపాదన నేపథ్యంలో కొత్త ఏడాది రూ.17,86,816 కోట్లు ద్రవ్య లోటు ఉంటుందని ప్రతిపాదించారు. ముగుస్తున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రూ.16.6 లక్షల కోట్లు లోటు ఉంటుందని అంచనా వేయగా, అది చివరకు రూ.17,55,319 కోట్లుగా తేలింది.

ఇగతేడాది ఆదాయ లోటును రూ.9,90,241 కోట్లుగా ప్రతిపాదించగా, చివరకు అది రూ.11,10,546 కోట్లకు చేరుకుంది. మార్చి నుంచి ప్రారంభమయ్యే 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఈ లోటు రూ.8,69,855 కోట్ల వరకు ఉరటురదని ప్రతిపాదించారు.

### చట్టసభల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం దక్కాలి.

జాతీయ మహిళా కమిషన్, ముస్సోరిలోని లాల్ బహాదుర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్' పేరుతో విశాఖలో జరిగిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాప్ చివరి రోజు కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.చట్ట సభల్లోనూ, స్థానిక సంస్థల్లోనూ మహిళలకు సమాన ప్రాతినిధ్యం, రాజకీయ పదవులు దక్కాలని, అన్ని స్థాయిల్లో మహిళా ప్రతినిధుల నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు దోహదపడతాయని తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆర్థిక సాధికారత, సమాన వారసత్వ వాటాల విలువలపై మాట్లాడారు. మహిళా ప్రజా ప్రతినిధులు విభిన్న నైపుణ్యాలు కలిగి చక్కగా రాణించాలని, సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని కోరారు.

# ధర్మస్థలిలో సంకల్ప దీక్ష



రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులకు రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. ప్రభుత్వాన్ని పొగిడేవారే తప్ప విమర్శించే వారు ఉండకూడదన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. తమ కోర్కెలు, డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎవరు గళమెత్తినా, ఎవరు ఉద్యమించినా నిర్దాక్షిణ్యంగా అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

పాదయాత్రల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానమే పునరుద్ధరించాలని, కొత్తగా ప్రతిపాదిస్తున్న "గ్యారంటీడ్ పెన్షన్ పథకం" ఎవరికీ సమ్మతం కాబోదని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రత్యేకించి యుటియఫ్ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాము అనుకున్న జిపిఎస్ పథకాన్ని ఎలాగైనా అమలు చేయాలనుకుంటున్న ప్రభుత్వం; పిఆర్‌సి తరహాలోనే జిపిఎస్‌పై కూడా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నది. జిపిఎస్‌ను రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టం చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు భోగట్టా. ఈ విషయాలన్నీ సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తెలియజెప్పేందుకు వారిని సంసిద్ధం చేసేందుకు 2కె-5కె-10కె పాదయాత్రలు, సంతకాల సేకరణ, సిపిఎస్ ఇంటికి యుటియఫ్, మిని సమావేశాల పేరుతో గడిచిన 2 నెలలుగా యుటియఫ్ అనేక కార్యక్రమాలు నిర్వహించింది.







బడ్జెట్ సమావేశాలకు ముందే ఒక భారీ సమావేశం నిర్వహిం చడం ద్వారా మన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజెప్పాలని సంకల్పించి ఫిబ్రవరి 3వ తేదీన "ధర్మస్థలిలో సంకల్ప దీక్ష" సభ తలపెట్టింది. ప్రస్తుతం విజయవాడలో ఎటువంటి సభలకు అనుమతినివ్వలేమని పోలీసులు నిస్సహాయత వ్యక్తం చేసినందున, విజయవాడకు 35 కి.మీ. దూరంలో కృష్ణా జిల్లా గన్నవరం ప్రక్కనే గల చినఅవుటుపల్లిలో గల సుందరయ్య విద్యానగర్ కాలనీలో సంకల్ప దీక్ష సభ నిర్వహించాలని నిర్ణయించి తగిన ఏర్పాట్లు చేసేందుకు పోలీస్ పర్మిషన్ కోరడం జరిగింది. అంతేగాదు ఈ సభకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను, రాజకీయ పార్టీలతోబాటు ఉద్యోగుల సమస్యలపై ఏర్పరిచిన – గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌గా వ్యవహరిస్తున్న మంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని తెలియ జేసాము. అయినా, జిఓ 1 అమలులో ఉందని కొంతసేపు, సభ ప్రాంగణం హైవేకి దగ్గరగా వుందని మరికొంతసేపు, డిజిపి అనుమతి లేనిదే సభకు పర్మిషన్ ఇవ్వలేమంటూ పోలీసులు వాదించారు. ఆ తర్వాత డిఎస్‌పి సూచన మేరకు డిజిపి కార్యాలయాన్ని, వారి సూచన మేరకు డిఐజిను, ఆయన సూచన మేరకు కృష్ణా జిల్లా ఎస్‌పిను ఇలా ఎందరిని కలిసినా పర్మిషన్ ఇవ్వకుండా త్రిప్పించి చివరి క్షణంలో అనుమతి లేదని చెప్పారు. అంతేకాదు సభను రద్దు చేసుకున్నట్లు ప్రకటించాలని నాయకత్వంపై ఒత్తిడి తేవడం ప్రారంభించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరి గమనించిన మీదట ఎట్టి పరిస్థితుల్లోనూ సంకల్ప దీక్ష సభ వాయిదా వేయకుండా నిర్వహించాలని, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది.

ఎప్పటిలాగనే సంకల్ప దీక్షకు బయలుదేరిన ఉపాధ్యాయులను, యుటియఫ్ కార్యకర్తలను ఎవరినీ సభకు హాజరు కానివ్వకుండా అర్ధరాత్రి నోటీసులు జారీ చేయడం, వందలాదిమందిని హౌస్ అరెస్టు చేయడం వంటి చర్యలకు పోలీసులు పాల్పడ్డారు. ధర్మస్థలికి తరలివస్తున్న వేలాదిమందిని టోల్‌గేట్ల వద్దే నిలిపివేసారు. వారిని దాటుకుని సభా ప్రాంగణానికి చేరుకుంటున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లాల నాయకత్వం సహా వందలాదిమంది ఉపాధ్యా యులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**పిడిఎఫ్ ఎమ్మెల్సీల సంకల్ప దీక్ష**

పోలీసులు అరెస్టులు చేసినా యుటియఫ్ కార్యకర్తల సంకల్పం చెక్కుచెదరలేదు. దీంతో పోలీసు స్టేషన్‌లోనే 36 గంటల సంకల్ప దీక్ష చేపట్టాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. మరోప్రక్క ఉపాధ్యాయుల అరెస్టులను నిరసిస్తూ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, పలువురు రాష్ట్ర కార్యదర్శులు, జిల్లాల నాయకత్వం సంకల్ప దీక్ష చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఎమ్మెల్సీల దీక్ష సమాచారం మీడియా ద్వారా రాష్ట్రమంతటా వ్యాపించింది. దీంతో ప్రభుత్వం ఉలిక్కిపడింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయడమే కాకుండా ఆర్‌టిసి బస్సుల్లో దూర ప్రాంతాలకు తరలించి విడిచిపెట్టింది. ఈ విధంగా ప్రభుత్వం సంకల్ప దీక్ష సభను భగ్నం చేసినా పాత పెన్షన్ విధానమే అమలు చేయాలన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల వాణిని యుటియఫ్ బలంగా విన్పించగలిగింది.

**మద్దతుగా నిలిచిన సిపిఎం, సిపిఐ :**

యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేపట్టిన సంకల్ప దీక్షకు సిపిఎం, సిపిఐ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుతో రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం ఉండదన్నారు. సిపిఎస్‌పై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తేనే జగన్ ప్రభుత్వం ఉంటుందన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో ఐక్య ఉద్యమాలు వస్తాయని, అప్పుడు తప్పకుండా సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందేనని అన్నారు. సంకల్ప దీక్ష భవిష్యత్‌లో సమరదీక్షగా మారేందుకు పునాది పడిందని ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ఫలితం అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం, సిఎం క్యాంప్ కార్యాలయాలకు, చివరకు గన్నవరంకు దూరంగా ఉన్నా సంకల్ప దీక్ష సభకు అనుమతి ఇవ్వకపోడం చూస్తూంటే ప్రభుత్వం ఉపాధ్యాయులకు భయపడుతున్నట్లుగా అన్పిస్తోందన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వానికి గుణపాఠాలు చెప్పే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని అన్నారు. భవిష్యత్ ఉద్యమాలకు తమ మద్దతు ఉంటుందన్నారు.

పోలీస్ స్టేషన్లలో అరెస్టు అయిన వారిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు పి.మధు, సిఐటియు, అంగన్‌వాడీ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పలువురు పరామర్శించి సంఘీభావం తెలియజేసారు.





**ఏపి ఎన్‌జిఓల మద్దతు**

యుటియఫ్ చేపట్టిన సంకల్ప దీక్షకు ఏపి ఎన్‌జిఓ సంఘం మద్దతు పలికింది. అరెస్టు అయిన యుటియఫ్ నాయకులను, ఉపాధ్యాయులను పోలీస్ స్టేషన్లలో ఏపి ఎన్‌జిఓ సంఘం నాయకులు పరామర్శించి సంఘీభావం తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో చేపట్టిన సంకల్ప దీక్ష కార్యక్రమానికి ఏపి ఎన్‌జిఓ సంఘం (వెస్ట్ కృష్ణ) అధ్యక్షులు విద్యాసాగర్ హాజరవ్వడమే కాక తమ సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు కలిగే లాభం ఏదీ లేదన్నారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణే అందరికి మేలు కల్గిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఏపిఎన్‌జిఓలు, ఉపాధ్యాయ సంఘాలు కలసి సిపిఎస్ రద్దుకు ఉమ్మడి పోరాటాలు చేస్తామన్నారు.

**ఉపాధ్యాయ సంఘాల మద్దతు**

యుటియఫ్ చేపట్టిన సంకల్ప దీక్షకు ఏపిటిఎఫ్ 1938, సిపిఎస్-యుఎస్, సిపిఎస్-ఇఎ సంఘాలు మద్దతు పలికాయి. ఏపిటిఎఫ్ 1938 జిల్లా కార్యదర్శి పోలీస్ స్టేషన్ సందర్శించి అరెస్టు అయిన రాష్ట్ర నాయకత్వాన్ని కలసి సంఘీభావాన్ని తెలియజేసారు.

**జిల్లాల్లో నిరాహార దీక్షలు**

ఉపాధ్యాయుల అరెస్టులకు నిరసనగా సంకల్ప దీక్ష నిరసన కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 5వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో ఉపాధ్యాయులు నిరహారదీక్షలు చేపట్టారు. వీటికి కూడా కొన్ని జిల్లాలలో పోలీసులు అనుమతి ఇవ్వకపోడంతో యుటియఫ్ జిల్లా కార్యాలయాల్లోనే దీక్షలు చేపట్టారు. జిల్లాల్లో జరిగిన నిరాహారదీక్షలకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. రానున్న కాలంలో మరిన్ని మిలిటెంట్ పోరాటాలకు కావలసిన స్థైర్యాన్ని ఈ పోరాటం కల్పించింది.

కార్పొరేట్ల మాయాజాలంలో చిక్కుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి అండతో తమ అధికారాన్ని సుదీర్ఘకాలం కొనసాగించాలను కుంటున్నాయి. అందుకే ప్రభుత్వరంగ సంస్థలు, ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, ఓడరేవులు ఒక్కటేమిటి సమస్తం వారికి కారుచౌకగా కట్టబెడుతున్నాయి. వారి వ్యాపారాలకు ఉద్యోగుల కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెడుతున్నాయి. ఉద్యోగుల జీవిత భద్రతను గాలికి వదిలేస్తున్నాయి. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా మనం పోరాడాలి. కలసివచ్చే వారిని కలుపుకుంటూ పోవాలి. ఒక్కరోజు పోరాటంతో ఫలితం రాదు. ఎడతెరిపిలేని పోరాటాలతో మాత్రమే ఉద్యోగ వ్యతిరేక విధానాలను వెనక్కు నెట్టగలం. అటువంటి పోరాటాలకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి.

చివరిగా ఒక మాట! పాత పెన్షన్ విధానం పునరుద్ధరణే యుటియఫ్ సంకల్పం. అందుకోసమే యుటియఫ్ పనిచేస్తుంది. పోరాడుతుంది. ఆ పోరాట క్షేత్రమే ఒక ధర్మస్థలి.

ధర్మస్థలిలో ఓపిఎస్ సాధనే యుటియఫ్ సంకల్పం.

**కోవిడ్ అనంతరం**

# ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరుగుదల విద్యార్థుల అభ్యసన స్థాయిల్లో క్షీణత

Annual Status of Education Report

असर ASER 2022 RURAL

Facilitated by PRATHAM

4 సం॥ల విరామం తర్వాత, కోవిడ్ అనంతరం మొదటి జాతీయ వార్షిక నివేదికను 18 జనవరి 2023న ప్రకటించారు. ఈ సర్వేను ప్రథమ్ ఎన్జీవో నిర్వహించింది. దేశంలోని 616 జిల్లాల్లో 19,000 గ్రామాలలో సుమారు 7,00,000 మంది విద్యార్థులతో ఈ జాతీయ సర్వేను నిర్వహించి జాతీయ విద్యాస్థాయిని అంచనా వేసింది. కరోనా మహమ్మారి పర్యవసానంగా పిల్లల అభ్యసనా సామర్థ్యం తీవ్రంగా ప్రభావితమైందని ఈ నివేదిక తెలియజేసింది. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లపాటు పాఠశాలలు మూతపడడంవల్ల అభ్యసనంలో గతంలో సాధించిన మెరుగుదల కూడా దెబ్బతిన్నట్లు నివేదిక పేర్కొంది. బాల బాలికల అభ్యసనా సామర్థ్యం చదవడం లోనూ, లెక్కలు (కూడిక, తీసివేత, గుణించడం, భాగిం చడం)లోనూ 2012 స్థాయికి దిగజారింది. ఖచ్చితంగా ఒక దశాబ్ద కాలంపాటు వెనక్కు పోయామంటే కరోనా మహమ్మారి దెబ్బ తీవ్రత ఎంతలా ఉందో విశదమవుతోంది. ఒక నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ 'ప్రథమ్' సంస్థ1995 నుంచి దేశంలో విద్యారంగాన్ని విశ్లేషణ చేయడం గొప్ప అంశంగా చెప్పవచ్చు. ప్రభుత్వాల వైఖరి, ఉపాధ్యాయుల వైఖరి, సమాజవైఖరి, విద్యార్థుల వైఖరి అనే నాలుగు అంశాల విశాల చట్రంలో మాత్రమే విద్యారంగ స్థితిని వీలైనంత సమగ్రంగా అధ్యయనం చేయడం జరుగుతుంది. దానికి దగ్గరగా ప్రథమ్ సంస్థ నివేదిక విశ్లేషణ ఉన్నాయని మనం భావించవచ్చు.



ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

జనవరి 18వ తేదీన యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (అసర్ రిపోర్ట్) పదిహేడవ వార్షిక నివేదిక విడుదలయ్యింది. పాఠశాల విద్యలో కీలకమైన తెలుగు (మాతృభాష), ఇంగ్లీషు, లెక్కలు ఈ మూడింటిలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఎన్‌రోల్ మెంట్ మరియు హాజరు, ప్రైవేటు ట్యూషన్‌లు, అభ్యసన స్థాయిల్లో చదవడం మరియు అర్థమెటిక్‌లో ఫౌండేషన్ స్కిల్స్, చిన్న పాఠశాలలు- మల్టిగ్రేడ్ తరగతి బోధన, ఉపా ధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు, పాఠశాలలో మౌలిక వసతులు తదితర అంశాల ఆధారంగా ఈ నివేదికను తయారు చేసారు. 2014-2018 వరకు, 2018 - 2022 వరకు పరిస్థితులను బేరీజు వేసి ప్రమాణాలను విశ్లేషించింది.

భారత్‌లో కరోనా మహమ్మారి అనంతరం అనేక మంది చిన్నారులు ప్రయివేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడులకు తరలిపోయారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇవే పరిస్థితులు. కోవిడ్ నేపథ్యంతో ఉపాధి కోల్పోవడం, ఆదాయాలు తగ్గిపోవడం మరోవైపు డిజిటలైజేషన్ పేరిట ప్రయివేటు విద్యా సంస్థలు భారీగా ఫీజులు వడ్డిస్తుండటంతో గ్రామీణ ప్రజానీకం తమ పిల్లలను ప్రయివేటు స్కూళ్లను మాన్పించి.. సర్కార్ పాఠశాలలకు పంపించడం జరుగుతుంది. ఈ నివేదిక ననుసరించి 2018-2022 మధ్యలో దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రయివేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను తీసుకున్న చిన్నారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2018లో ప్రభుత్వ స్కూళ్లలో చేరిన పిల్లల సంఖ్య 65.6 శాతంగా ఉండగా.. 2022లో అది 72.9 శాతానికి పెరిగింది. ఆరు నుంచి 14 ఏళ్ల మధ్య వయసును చిన్నారుల్లో 98.4 శాతం మంది నమోదు చేయబడ్డారు. పూర్వ ప్రాథమిక, ప్రాథమిక స్కూళ్ల చేరికల్లో మంచి పురోగతి ఉన్నట్లు పేర్కొంది. మరోపక్క, అన్ని తరగతుల స్కూల్ చిన్నారుల పఠనాశక్తి 2012కు ముందు స్థాయి వరకు పడిపోయాయి. అలాగే కనీస గణిత నైపుణ్యాలు 2018 స్థాయిలకు పడిపోవటం గమనార్హం. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లోనిప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాల,బాలికల గ్రేడ్వాజరు కనిపించింది. రెండో తరగతి స్థాయి పాఠాలను చదవగలిగే మూడో తరగతి పిల్లల శాతం ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లలో 2018లో 27.3 శాతం నుంచి 2022లో 20.5 శాతానికి పడిపోయింది. ఈ తగ్గుదల ప్రతి రాష్ట్రంలోనూ కనిపించింది. 2018లో పఠనా స్థాయి అధికంగా ఉన్న రాష్ట్రాలలో అదే ఏడాది నుంచి పది శాతం కంటే ఎక్కువ పాయింట్లు పడిపోయిన రాష్ట్రాల జాబితాలో హిమాచల్ ప్రదేశ్ (47.7 శాతం నుంచి 28.4 శాతం), హర్యానా (46.4 శాతం నుంచి 31.5 శాతం) లు ఉన్నాయి.

జాతీయ గణాంకాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ మెరుగైన స్థాయిలో ఉన్నట్లుగా సర్వే నివేదిక తెలియజేసింది. పూర్వ ప్రాథమిక స్కూళ్లలో జాతీయ సగటుకు మించి ఏపీలో చిన్నారుల చేరికలుండటం. బాలికల డ్రాపౌట్లు అతి తక్కువగా ఉండటం. ఆంగ్లం సామర్థ్యంలో జాతీయ సగటుకు మించి ఫలితాలు, 8వ తరగతి గణితంలోనూ అదే తరహా, ప్రైవేటు ట్యూషన్లకు డిమాండ్ పెరగడం మనం గమనించవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యారంగ పరిస్థితిని విశ్లేషించేందుకు ప్రథమ్ సంస్థ 390 గ్రామాలలో సర్వే నిర్వహించింది. 7,760 కుటుంబాలు, 3 నుంచి 16 ఏళ్ల మధ్య వయసున్న 12,950 మంది విద్యార్థులు సర్వేలో పాల్గొన్నారు.

మూడేళ్ల వయసు పిల్లలకు జాతీయ స్థాయిలో 78.3 శాతం మందికి బాల్యవిద్య అందుతున్నట్లు సర్వే పేర్కొంది. 2018లో ఇది 71.2 శాతం మాత్రమే ఉంది. మూడేళ్ల అనంతరం ప్రీస్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలలో చేరేవారు 2018లో 57.1 శాతం మంది ఉండగా 2022లో 66.8 శాతానికి పెరిగింది. నాలుగేళ్ల వయసు చిన్నారుల చేరికలు 50.5 శాతం నుంచి 61.2 శాతానికి పెరిగాయి. ఇదే కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయికి మించి ప్రగతి సాధించినట్లు ప్రథమ్ సర్వే వెల్లడించింది. రాష్ట్రంలోని అంగన్‌వాడీలు, ప్రీస్కూళ్లలో చేరే పిల్లలు 2018లో 71.3 శాతం ఉండగా 2022 నాటికి 80.7 శాతానికి పెరిగారు. నాలుగేళ్ల వయసు పిల్లల చేరికలు 53.4 నుంచి 68.3 శాతానికి పెరిగాయి.

దేశంలో ప్రభుత్వ స్కూళ్లలో 6-14 వయసు పిల్లల చేరికలు 2014 నాటికి 64.9 శాతం ఉండగా నాలుగేళ్ళలో పెద్ద పెరుగుదల లేదు. 2018 నాటికి 65.6 శాతానికి చేరుకోగా 2022లో 72.9 శాతానికి పెరిగినట్లు ప్రథమ్ సంస్థ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ స్కూళ్లలో చేరికలు 63.2 శాతం నుంచి 70.8 శాతానికి చేరినట్లు సర్వే పేర్కొంది. 2018 నుంచి 2022 మధ్య చేరికల్లో జాతీయ స్థాయి పెరుగుదల 7.3 కాగా ఆంధ్రప్రదేశ్‌లో 7.6గా ఉంది.

బాలికల చేరికల విషయంలో జాతీయ స్థాయిలో ఏపీ ముందు వరుసలో నిలిచింది. 11 - 14 ఏళ్ల మధ్య వయసు బాలికల్లో పాఠశాలలకు వెళ్లని వారు జాతీయ స్థాయిలో 2006లో 10.3 శాతం కాగా 2018 నాటికి 4.1 శాతానికి తగ్గింది. 2022లో రెండు శాతానికి తగ్గిపోయింది. అదే ఆంధ్రప్రదేశ్‌లో బాలికల డ్రాపౌట్లు 1 శాతం లోపే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 15 - 16 ఏళ్ల వయసు బాలికల్లో పాఠశాలలకు రాని వారు జాతీయ స్థాయిలో 2008 నాటికి 20 శాతం ఉండగా 2018లో అది 13.5 శాతానికి తగ్గింది. 2022 నాటికి 7.9 శాతానికి తగ్గిపోయినట్లు అసర్ ప్రకటించింది. అదే ఆంధ్రప్రదేశ్‌లో స్కూళ్లకు దూరమైన 15 - 16 ఏళ్ల వయసు బాలికలు 2 శాతం లోపేనని తెలిపింది. మధ్యప్రదేశ్ (17శాతం), ఉత్తర్‌ప్రదేశ్ (15 శాతం), చత్తీస్‌ఘడ్ (11.2 శాతం)లో జాతీయ సగటుకు మించి బడికి దూరమైన బాలికలున్నట్లు పేర్కొంది.

దేశవ్యాప్తంగా ప్రైవేట్ ట్యూషన్లను ఆశ్రయిస్తున్న విద్యార్థుల శాతం పెరిగినట్లు అసర్ సర్వే తెలిపింది. 1 - 8 తరగతుల విద్యార్థుల ట్యూషన్లు 2018 - 22 మధ్య మరింత పెరిగినట్లు వెల్లడించింది. 2018లో 26.4 శాతం మంది ట్యూషన్లను ఆశ్రయించగా 2022 నాటికి 30.5 శాతానికి పైగా ఉన్నట్లు పేర్కొంది. అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లల్లో ఇది ఒకేమాదిరిగా ఉందంటే పిల్లలు బడిలో నేర్చుకున్నది చాలడంలేదన్న భావన తల్లిదండ్రుల్లో పెరిగిందన్నమాట. ఏమాత్రం స్తోమతున్నా ట్యూషన్లకు పంపుతున్నారు.

టీచర్లు, విద్యార్థుల హాజరు శాతం గతంలో కన్నా మెరుగు పడినట్లు సర్వేలో తేలింది. జాతీయ స్థాయిలో 2018లో టీచర్ల అటెండెన్సు 85.4 శాతం ఉండగా 2022 నాటికి 87.1 శాతానికి పెరిగింది. గతంలో వీరి హాజరు శాతం 72 శాతం మాత్రమే ఉంది. స్కూళ్లలో పిల్లల హాజరు కూడా గణనీయంగా పెరిగినట్లు నివేదిక పేర్కొంది.

రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులు ఆంగ్లంలో మంచి పురోగతి సాధించారని అసర్ 2022 నివేదిక పేర్కొంది. ఆంగ్లం, గణితంలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నివేదికలో పొందుపరిచారు. ఇంగ్లీషులో కేపిటల్ లెటర్స్, స్మాల్ లెటర్స్, సింపుల్ 3 లెటర్ వర్డ్‌లు, అతి చిన్న వాక్యాలను ఇచ్చి 3, 5, 8 తరగతుల విద్యార్థులతో సర్వే చేయడం జరిగింది.జాతీయ స్థాయిలో 5వ తరగతి పిల్లల్లో 2016లో ఇంగ్లీషులో సామర్థ్యాలున్న పిల్లలు 24.7 శాతం మేర ఉండగా 2022లో అది 24.5 శాతంగా ఉంది. అదే 8వ తరగతిలో 45.3 శాతం నుంచి 46.7 శాతానికి పెరుగుదల ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జాతీయ సగటును మించి ఫలితాలు నమోదయ్యాయి. ఏపీలో ఇంగ్లీషులో సామర్థ్యాలున్న (చిన్న వాక్యాలను చదవడం) పిల్లలు 5వ తరగతిలో 42.5 శాతం మంది ఉన్నట్లు నివేదిక తెలిపింది. అదే 8వ తరగతిలో 69.8 శాతం ఉన్నారు.

అంకగణితం (అర్థమెటిక్స్)లో దేశవ్యాప్తంగా పిల్లల్లో సామర్థ్యాలు తగ్గాయని నివేదిక పేర్కొంది. కరోనా సమయంలో విద్యార్థులకు ఎదురైన ప్రతికూల పరిస్థితులే ఇందుకు కారణం. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లన్నిటిలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు వివరించింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో 3, 5వ తరగతుల పిల్లలు ఒకింత వెనుకబడి ఉండగా 8వ తరగతి పిల్లల సామర్థ్యాలు జాతీయ సగటుకు మించి ఉన్నాయని ప్రథమ్ సంస్థ తెలియజేసింది. గణితంలో డివిజన్ చేసే 8వ తరగతి పిల్లలు జాతీయస్థాయిలో 2018లో 44.1 శాతం మంది ఉండగా 2022 నాటికి స్వల్పంగా 44.7 శాతానికి పెరిగింది. ఏపీలో ఇది 2018లో 47.6 శాతం కాగా 2022లో 51.7 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

మానవాభివృద్ధి సూచికల్లో ముందున్న కేరళ రాష్ట్రం అసర్ నివేదికలోనూ అనేక విషయాల్లో మెరుగైన స్థానంలో ఉంది. దేశమంతటా 60 మందికన్నా తక్కువ మంది విద్యార్థులుండే పాఠశాలల సంఖ్య పెరుగుతూ వస్తుంటే కేరళలో అది తగ్గుతోంది. దేశానికి అభివృద్ధి నమూనాగా ఊదరగొట్టిన గుజరాత్, విద్యారంగంలో మత విద్వేషాలను పెంచుతున్న కర్ణాటక పరిస్థితి అధ్వానంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో నాడు-నేడు వంటి పథకంవల్ల పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు మెరుగుపడ్డాయి. అయితే, వాటి వినియోగం విషయంలో కొన్ని లోపాలున్నాయి. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు అందజేయడం, అమ్మ ఒడి పథకంతో పిల్లల నమోదు శాతం పెరగడంతోపాటు హాజరు శాతంలోనూ పెరుగుదల ఉంది. అయితే, అభ్యసన సామర్థ్యంలో అంత పెంపుదల లేదు. దేశవ్యాప్తంగా తగ్గినట్టే ఇక్కడా తగ్గుదలే నమోదయింది. ఇంగ్లీషు మీడియం గురించి ప్రభుత్వం గొప్పగా చెబుతున్నా ఆచరణలో అంతగా లేదు. మూడు అక్షరాలున్న బస్, ఫ్యాన్ లాంటి పదాలను మూడో తరగతి విద్యార్థుల్లో 24.3 శాతం మంది చదవలేని పరిస్థితి నెలకొంది. ఒకటో తరగతి వాచకంలో ఉన్న తెలుగు వాక్యాన్ని ఐదో తరగతి విద్యార్థుల్లో 28 శాతం మంది చదవలేకపోవడం పరిస్థితికి దర్పణం పడుతోంది. 'దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందన్న' కొఠారీ కమిషన్ వ్యాఖ్య అక్షర సత్యం. పాలకులు, విధాన రూపకర్తలూ ఈ విషయాన్ని సదా గుర్తుంచుకోవాలి. అసర్ నివేదికను హెచ్చరికగా పరిగణించి వివిధ స్థాయిల్లోని లోటుపాట్లను అధిగమించడానికి కృషి చేయాలి.

# సత్యం కోసం నిలబడటం ...
# నిటారుగా నిలబడ్డ జీవి లక్షణం కావాలి



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

సత్యం చెప్పడం అంత ఈజీ కాదు...ఉన్న విషయాన్నే కదా చెబుతున్నది అనుకుంటాము. కానీ ఆ సత్యం పాలకులకు నచ్చకపోతే, సత్యం పలికిన వారికి, సత్యం కోసం నిలబడిన వారికి కష్టాలే.. అయినా ప్రాణం పోతున్నా.. నమ్మిన సత్యం కోసం నిలబడ్డవారు చరిత్రలో చిరస్థాయిగా నిలబడ్డారు. అమర వీరులయ్యారు.. సత్యం కోసం చావుపై చిరునవ్వు సంతకం చేసినవారిందరో..

**నిజం కోసం నిలబడ్డవారు..**

నమ్మకాలు కాదు నిరూపణలు కావాలని, వాస్తవ విషయాలు ప్రచారం చేసి, నమ్మకాలను ప్రశ్నించినందుకు చార్వాకులను భౌతికంగా తుదముట్టించారు. ప్రాణాలను తీస్తున్నా సత్యం కోసం ప్రచారం చేయడం ఆపలేదు. చార్వకులందరినీ రాక్షసులని ప్రచారం చేసినా, ఈ సమస్త విశ్వం ప్రకృతి సూత్రాలు మీదే ఆధార పడుతుందని నిరూపించారు. ఎక్కడ రాజీ పడలేదు, భయపడలేదు .అందుకే చార్వాకులు భారతదేశ మొదటి భౌతికవాదులుగా చిరస్థాయిగానిలిచిపోయారు. వారు చెప్పిన సత్యం నేటికీ వాస్తవంగానే ఉంది. మానవుడు పుట్టుక అత్యంత రహస్యం ఎవరో కనుగొనలేదని ఎవరికో **ఇచ్చ** కలగటం మానవుడు, భూమి సమస్త ప్రపంచం ఏర్పడిందని, ఇప్పుడున్న ఈ రూపం లోనే మనిషి ఉద్భవించాడని, తన కష్టాలకి,సుఖాలకు, జ్ఞానం, చైతన్యం అంతా తన చేతుల్లో ఏమీ లేదని చెప్పే నమ్మకాలకు భిన్నంగా పరిసరానుగుణ్యతను, పరిణామవాదాన్ని నిరూపణలతో సహా నిరూపించారు డార్విన్. “పరిసరాలను అనుగుణంగా తన శరీర నిర్మాణాన్ని, ఆహార పు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోగలిగిన జీవులు అభివృద్ధి చెందుతూ వస్తాయని”, నిటారుగా నిలబడటానికి మనిషి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా డని శాస్త్రీయంగా నిరూపించిన సిద్ధాంతాన్ని ఆరోజు నమ్మకాల పేరుతో అంగీకరించలేదు. కానీ ఇదే సత్యమని నిరూపించబడింది. ఈ మాట చెప్పినందుకు డార్విన్‌ని హింసించారు. జైలు పాలు చేశారు. కోర్టులు చుట్టూ తిప్పారు అవహేళనకు గురిచేసారు. అయినా సత్యం కోసం నిలబడ్డారు డార్విన్.

**సత్యాన్వేషణ**

సత్యాన్వేషణకు హేతువు (reason), తర్కం (logic) ప్రధాన సూత్రాలని – నమ్మకం కాదని, భూమి కేంద్రంగా సమస్త విశ్వం తిరుగుతుందని చెప్పే నమ్మకం తప్పని, సూర్యకేంద్ర సిద్ధాంతం వాస్తవమని, సూర్యుడు నక్షత్రం మాత్రమేనని, దీని చుట్టూ విశ్వం తిరుగుతుందని నిరూపించిన శాస్త్రవేత్త కోపర్నికస్. సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నందుకు తన మత పెద్దలే 8 సం॥ల పాటు అత్యంత దారుణ పద్ధతిలో కఠిన కారాగారం విధించారు. ప్రతిరోజు భూ కేంద్ర సిద్ధాంతమే వాస్తవమని, సూర్యకేంద్ర సిద్ధాంతం తప్పు అని చెప్పాలని వర్తమానం పంపినా భయపడకుండా 8 సం॥లు కఠినన కారాగార శిక్ష అనుభవించిన వారు బ్రూనో.

నమ్మకాలను కాదని సైన్సు వాస్తవాన్ని ప్రచారం చేసినందుకు 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అనంతరం 1600 సం॥ ఫిబ్రవరి 17 ఇటలీ వీధుల్లో ప్రజలందరి సమక్షంలో అత్యంత కిరాతకంగా సజీవ దహనం బ్రూనేని చేయటానికి ఒక క్షణం ముందు ఇప్పటికైనా భూకేంద్ర సిద్ధాంతమే వాస్తవం అని చెప్పి నీ ప్రాణాల్ని దక్కించుకోమని చెప్పిన పాలకులకు” నా మరణం మిమ్మల్ని నరకయాత్ర పెడుతుంది. నన్ను భౌతికంగా దహనం చేసినా నిజం ఎప్పటికైనా నిజంగానే నిరూపితం అవుతుంది” అని సజీవ దహనం అవుతూ బ్రూనో పలికిన మాటలు ఇప్పటికి స్ఫూర్తి నిస్తున్నాయి. బ్రూనో మరణం జ్ఞాన సముపార్జనకు, సత్యాన్వేషణకు, హేతుబద్ధ ఆలోచనలకు గొప్ప పునాదిని వేసాయి. ఆధునిక భౌతిక శాస్త్రం, సమాజం వేగంగా అభివృద్ధి చెందటానికి బాటలు వేసింది.

**విప్లవ వీరులుగా....**

చేగువేరా, ఫెడరల్ కాస్ట్రో, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు ఎందరో తమ నమ్మిన సిద్ధాంతం కోసం, సత్యాన్ని ప్రచారం చేయటం కోసం తమ ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించారు. **“ఏక్షణాన మరణం సంభవించినా, నేను దాని ఆహ్వానిస్తాను ..కానీ ఒక్క మాట ఈ యుద్ధభేరి మరో చెవికి వినిపించాలి. నా చేతిలోని ఆయుధం మరో చేతిని అందుకోవాలి... సామాజిక బాధ్యత బరువు అనుకుంటే, ఉద్యమాలు మనకెందుకులే అనుకుంటే బానిసగా బతికేందుకు సిద్ధపడాలి.. నా ఒక్కడి వల్లే దేశం మారిపోతుందా... అనుకునే ఏ ఒక్కడి వల్ల ఈ దేశానికి ఉపయోగం లేదు”** అంటారు చేగువేరా.

**“మనుషులను చంప గలరేమోగానీ, వారి ఆశయాలను మాత్రం చంపలేరు ..సత్యం కోసం చనిపోయిన వారు ఎల్లకాలం బ్రతికే ఉంటారు”** అని భగత్ సింగ్ చెప్పారు.

**నాడే కాదు నేడు కూడా..**

ప్రజా కళ కోసం జీవితాన్ని అంకితం చేసిన రష్మీ, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేసిన ధబోల్కర్, వాస్తవ చరిత్రను చెప్పటానికి ప్రయత్నం చేసిన MM కల్బుర్గి, అసమానతలను ప్రశ్నించిన గోవిందపన్సారే, మతతత్వంని ప్రశ్నించిన గౌరీ లంకేష్ .... లాంటి వారిని ఈరోజు చంపేశారు.

**సత్యమే గెలుస్తుంది**

తమకు తెలియని కాలంలో మానవ సమాజం కొన్ని నమ్మకాలను విశ్వాసాలను తయారు చేసుకుని ఉండవచ్చు. కాలక్రమంలో పరిశీలన వల్ల, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు విశ్వాసాలు తప్పని నిరూపించి ఉండవచ్చు. **రుజువైన సత్యాన్ని... విశ్వాసాల నమ్మకాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు, ఇప్పుడు, భవిష్యత్తులోనూ ఉంటాయి. వాటిని ఎదుర్కొని సత్యాన్ని ముందుకు తీసుకుపోవాలి.** 1600లో బ్రూనోని సజీవ దహనం చేసిన ఇటలీ పాలకులు 1889లో తమ తప్పు తెలుసుకుని సత్యమే గెలుస్తుంది అని బ్రూనో స్తూపాన్ని నిర్మించారు. డార్విన్ పరిణామ వాదం వాస్తవమని కరోనా సందర్భంలో కూడా నిరూపితమైంది ఇమ్యూనిటీని పెంచుకోగలిగిన జీవులే బతికాయి. సైన్స్ ద్వారా తయారైన వ్యాక్సినే మానవ సమాజం ని రక్షించింది. అందుకే పాలకులు వారి పరిపాలన ఆధిక్యత కోసం సత్యం మాట్లాడిన వారిని, వాస్తవాలు చెప్పేవారిని ఇబ్బంది పెట్టినా అంతిమ విజయం సత్యందే... ఇది సత్యం.

(గత సంచిక తరువాయి)

# పదోన్నతులు - రిజర్వేషన్లు



టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

గత సంచికలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులలో ఎస్సి/ఎస్టి/ విభిన్న ప్రతిభావంతులకు పదోన్నతులలో గల రిజర్వేషన్ల గురించి చర్చించడం జరిగింది. ఆ నిబంధన లు అమలు చేసే క్రమంలో కొన్ని ఉదాహరణ లను పరిశీలిద్దాం.

ప్రమోషన్ కేటగిరీలో 10 పోస్టులు నింపుతున్నారను కుంటే రోస్టర్ 1 నుండి ప్రారంభం అవుతుంటే ఇద్దరు ఎస్సి అభ్యర్థులకు రిజర్వేషన్ ద్వారా పదోన్నతి కల్పించ వలసి వుంటుంది. 2,7 పాయింట్లు ఎస్సి అభ్యర్థులకు కేటాయించి పదోన్నతి కల్పించాలి.

| సందర్భం -1 | | సందర్భం -2 | | సందర్భం -3 | |
|---|---|---|---|---|---|
| ఉద్యోగులు | ప్యానల్ | ఉద్యోగులు | ప్యానల్ | ఉద్యోగులు | ప్యానల్ |
| A | 1. A | A-SC | 1. A-SC | A | 1. A |
| B | 2. V-SC | B | 2. Q-SC | B | 2. D-SC |
| C | 3. B | C | 3. B | C | 3. B |
| D | 4. C | D | 4. C | D-SC | 4. C |
| E | 5. D | E | 5. D | E | 5. E |
| F | 6. E | F | 6. E | F | 6. F |
| G | 7. AB-SC | G | 7. SC Point | G | |
| H | 8. ST | H | 8 ST | H | 7. J-SC |
| I | 9. F | I | 9. G | I | 8. ST |
| J | 10. G | J | 10. H | J-SC | 9. G |
| K | | K | | K | |
| L | | L | | L | |
| M | | M | | M | |
| N | | N | | N | |
| O | | O | | O | |
| P | | P | | P | |
| Q | | Q-SC | | Q | |
| R | | R | | R | |
| S | | S | | S | |
| T | | T | | T | |
| U | | | | | |
| V-SC | | | | | |
| W | | | | | |
| X | | | | | |
| Y | | | | | |
| Z | | | | | |
| AA | | | | | |
| AB-SC | | | | | |
| AC | | | | | |

**ఉదా :1**

సీనియార్టీ లిస్ట్‌లో మొదటి 10 స్థానాలలో ఎస్సి ఉద్యోగి లేదనుకుంటే నింపవలసిన 22వ స్థానంలో ఉన్న ఎస్సి అభ్యర్థి (V) తోను, 7వ రోస్టర్ పాయింట్‌ను 28వ స్థానంలో ఉన్న అభ్యర్థి (AB)తోను ప్రమోషన్ ఇవ్వవలసి వుంటుంది.

**ఉదా : 2**

మొదటి పది స్థానాలలో ఒకే ఒక ఎస్సి అభ్యర్థి ఉంటే, 1వ పాయింట్‌లో ఉన్న ఎస్సి అభ్యర్థి (A)కు అదే స్థానంలో పదోన్నతి కల్పించాలి. దిగువకు అనగా ఎస్సికి కేటాయించబడిన 2వ పాయింట్‌లోకి తీసుకురాకూడదు. 2వ పాయింట్‌ను 17వ స్థానంలో ఉన్న అభ్యర్థి (Q)తో పదోన్నతి ద్వారా భర్తీ చేయాలి.

**ఉదా : 3**

మొదటి పది స్థానాలలో ఇద్దరు ఎస్సి అభ్యర్థులు ఉంటే 4వ స్థానంలో ఉన్న ఎస్సి అభ్యర్థి (D)కు 2వ రోస్టర్ పాయింట్‌లోను, 10వ స్థానంలో ఉన్న అభ్యర్థి (J)కు 7వ రోస్టర్ పాయింట్‌ను చేర్చి పదోన్నతి కల్పించాలి.

**విభిన్న ప్రతి భావంతులకు రిజర్వేషన్**

విభిన్న ప్రతిభావంతులకు పదోన్నతులలో 4 శాతం రిజర్వేషన్ కల్పించబడింది. 6,31,56,86 పాయింట్లలలో వారికి పదోన్నతి కల్పించవలసి ఉంది ఒక కేటగిరిలో అభ్యర్థులు దొరకకపోతే ఆ పోస్టును మరుసటి సంవత్సరమునకు క్యారీ ఫార్వర్డ్ చేయాలి. మరుసటి సంవత్సరం కూడా ఆ కేటగిరిలో అభ్యర్థి దొరకకపోతే వాటిలో అంతర్గత మార్పు ద్వారా ఇతర కేటగిరి అభ్యర్థులకు కేటాయించవచ్చు. ఆ క్యాటగిరిలో కూడా అభ్యర్థులు ఎవరు దొరకకపోతే రిజర్వేషన్ వర్తించని అభ్యర్థుల చేత భర్తీ చేయవచ్చు. మహిళా అభ్యర్థులు దొరక కపోతే పురుష అభ్యర్థులతో భర్తీ చేయవచ్చు.

**ఉదాహరణ**

6వ పాయింట్ లో తక్కువ చూపు లేదా అంద అభ్యర్థికి పదోన్నతి కల్పించవలసి ఉండగా ఆ కేటగిరి అభ్యర్థి లభించకపోతే మరుసటి సంవత్సరానికి క్యారీ ఫార్వర్డ్ చేయాలి. ఆ సంవత్సరం కూడా ఆ కేటగిరీలో ఎవరూ లభించకపోతే చెవిటి వారికి వారు కూడా లభించకపోతే చలనాంగాల వైకల్యత లేదా మస్తిష్కపక్షవాతం వారికి కేటాయించాలి వారు కూడా లభించకపోతే మూగవారు లేదా మానసిక గల వారికి లేదా బహుళ వైకల్యంగల వారికి కేటాయించాలి.

పై విధంగా పదోన్నతులలో రిజర్వేషన్ పాటిస్తూ అడిక్వసి చేరేంతవరకు భర్తీ చేయాలి అనంతరము ఆ పాయింట్లు కూడా జనరల్ పరిగణించబడతాయి.

# BUDGET 2023

# ఇది ప్రచారార్భాట బడ్జెట్




**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్** ప్రచార ఆర్భాట బడ్జెట్, ఎన్నికల బడ్జెట్‌హా తప్ప మరొకటి కాదు.

కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి ఈ ఆర్థిక సం॥లో ప్రభుత్వ మూలధన వ్యయాలను రూ.10 లక్షల కోట్లుగా నిర్ణయించామన్నారు.కానీ మూలధన వ్యయాల జాబితాని పరిశీలిస్తే అవి సంపన్న వర్గాల ప్రయోజనాల కోసమే ఉద్దేశించినవని అర్థం అవుతుంది. 2022- 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిహా బడ్జెట్ సవరించిన అంచనాల కన్నా,ఈ బడ్జెట్లో కేవలం ఏడు శాతం అధికంగా ఖర్చు చేయాలని ప్రతిపాదించారు. వడ్డీ చెల్లింపులను కూడా పరిగణలోకి తీసుకుంటే ,గత ఏడాది కన్నా కేవలం 5.4% పెంపుతో ఈ బడ్జెట్ ఖర్చుని కేటాయించారు.బడ్జెట్ మొత్తం లో 41.5% రుణాల రూపేణా సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటిదాకా తీసుకున్న రుణాల పై వడ్డీ కట్టడానికి 21% నిధులు వినియోగించవలసి ఉంది.

నేడు దేశంలో దేశ ప్రజల తలసరి ఆదాయం రూ1,97,468 అయ్యిందని, ఇదేదో గొప్ప ఘన కార్యం గా ఆర్థికమంత్రి చెప్పుకొచ్చారు. మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో 84% నేడు అప్పులు ఉండడం గమనార్హం.2004-14 మధ్య కాలంలో తలసరి ఆదాయంలో వృద్ధి 13.1% కాగా, 2014-23 మధ్య ఇదిహా 9.1% గా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా తలసరి ఆదాయంలో చూసుకున్నప్పుడు మన దేశం 144 వ స్థానంలో, జీవన ప్రమాణాలలో (HDI) చూస్తే 131 వ స్థానంలో(191 దేశాలలో), హంగర్ ఇండెక్స్‌లలో 101 స్థానం (107 దేశాలలో) ఉంది. కనుక, బడాయిలు మానేసి ప్రజాసంక్షేమం పై దృష్టి సారించవలసి ఉంది.



**పి.సతీష్**
అధ్యక్షులు
(ఇన్స్యూరెన్స్ ఉద్యోగుల జోనల్)

ఈ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న 50 నూతన ఎయిర్పోర్ట్ లు,హరిత వనాలు, గోదాముల నిర్వహణ, హార్టికల్చర్ ప్రోత్సాహక పార్కులు, కోస్టల్, అటవీ భూముల కోసం సింగల్ విండో అనుమతులు, ఎవరి ప్రయోజనాల కోసం ఉద్దేశించబడినవో స్పష్టంగా అర్థం అవుతుంది

ఈ బడ్జెట్‌లో కీలక రంగాలకు కేటాయింపులు నిరాశాజనకంగా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి రంగంపై శీతకన్ను వేశారు.2022-23 లో రూ 2,43,317 కోట్లు ఖర్చు చేయగా, ఈ బడ్జెట్‌లో రూ 2,38,204 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. ఉపాధి లేక జనం అల్లాడుతున్నా, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం రూ 60,000 కోట్ల కేటాయింపులు చేశారు.క్రితం ఏడాది ఈ పథకం కింద రూ 98,468 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే, ఈ ఏడాది ఏకంగా రూ 30,000 కోట్లు కోత పెట్టడం గమనార్హం. వ్యవసాయ రంగానికి 2022-2023 బడ్జెట్ లో రూ 1,51,521 కోట్లను కేటాయించగా, ఈ బడ్జెట్ లో 5% కోతతో రూ 1,44,224 కోట్లను కేటాయించారు.గత బడ్జెట్ లో 3.84% కేటాయింపు లు చేస్తే ,ఈ బడ్జెట్ లో 3.20% నిధులు మాత్రమే ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించింది ప్రస్తుత బడ్జెట్లో జిడిపిలో 0.3% శాతం, మొత్తం బడ్జెట్లో 2.5% మాత్రమే కేటాయించింది. గత ఏడాదితో పోలిస్తే 0.12% పెరిగినట్లు అనిపించినా, ఈ నిధులు ప్రభుత్వ రంగంలో విద్య నిర్వహించడానికి ఏమాత్రం సరిపోవు. శాస్త్ర సాంకేతిక రంగాలకు రెండు శాతం కేటాయించాల్సి ఉండగా 0.7% శాతం మాత్రమే కేటాయించింది.ఎస్సీ ఎస్టీ సంక్షేమం కోసం గతంలో బడ్జెట్లో రూ.1819.52 కోట్ల కేటాయించగా నేటి బడ్జెట్లో కేవలం రూ. 976.86 కోట్లు మాత్రమే కేటాయించారు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈసారి నిధులు పెద్దగా కేటాయించలేదు .

ఆరోగ్య రంగానికి రూ. 88,956 కోట్లు కేటాయిం చారు. కరోనా ఉపద్రవం కారణంగా జరిగిన జన నష్టం చూసైనా,ఆరోగ్యరంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడతారన్న ఆశలు అడియాసలు అయ్యాయి.మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన పోషకాహారం, సంక్షేమానికిహా కేటాయింపులు భారీగా తగ్గించారు. గత బడ్జెట్లో రూ 3,512.8 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో రూ 1514.32 కోట్లకు తగ్గించారు. యువజన క్రీడల రంగంలో కూడా కేంద్ర ప్రాయోజిత పథకాల కేటాయింపులలో కోత విధించారు. మైనారిటీ సంక్షేమ బడ్జెట్ లో 38% మేర భారీ కోత విధించారు.

కరోనా, నిరుద్యోగం కారణంగా ప్రజల ఇబ్బందులు పెరిగినా ప్రభుత్వం ఆహార సబ్సిడీల మొత్తాలను పెంచకపోగా భారీగా తగ్గించింది. ఆహారసబ్సిడీ పథకంలో ఏకంగా 90 వేల కోట్ల రూపాయలకు కేంద్రం కోత పెట్టింది. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేసే చర్య ఒక్కటంటే ఒక్కటీ కూడా బడ్జెట్‌లో ప్రస్తావనకు నోచుకోలేదు.నిరుద్యోగం తీవ్రంగా ప్రబలుతున్న వేళ ఉద్యోగ, ఉపాధి కల్పన అంశాలనైనా కేంద్రం పట్టించుకుంటుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. ఎరువులపై సబ్సిడీని గత బడ్జెట్‌తో పోలిస్తే రూ 50 వేల కోట్ల రూపాయల మేర తాజాబడ్జెట్‌లో కేంద్రం తగ్గించింది. ఫలితంగా వ్యవసాయం ఇంకా భారంగా మారనుంది.

పిఎం కిసాన్‌కి రూ 8 వేల కోట్లు తగ్గించింది. పెట్రోలియం సబ్సిడీలో రూ.6,900కోట్లు కోత పెట్టారు.కరోనా మహమ్మారి ఇంతలా కల్లోలం, సృష్టిస్తే, గతేడాది ఆరోగ్య రంగ కేటాయింపుల్లో రూ.9225 కోట్లు,విద్యా రంగ బడ్జెట్‌లో రూ.4297కోట్లు ఖర్చు చేయకుండా మురగబెట్టారు.

ప్రధానమంత్రి స్వాస్త్య సురక్షా యోజన పథకం కింద AIIMS, మరియు మెడికల్ కాలేజీ లు ఏర్పాటు చేయడానికి 2022-23 లోహా రూ 10,000 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

ఈ బడ్జెట్‌లో రూ 3,365 కోట్లు మాత్రమే కేటాయించింది. మధ్యాహ్న భోజన పథకానికి సైతం క్రితం ఏడాదితో పోల్చుకుంటే రూ 1000 కోట్లు తక్కువ కేటాయింపులు చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఐసీడీఎస్, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ విద్యా మిషన్, జాతీయ జీవనోపాధి మిషన్ కు ప్రభుత్వం ఎలాంటి కేటాయింపులు పెంచలేదు. అసంఘటిత కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదు. సంక్షేమ పథకాలు అందరికీ అమలు చేయాలన్న అంశాన్ని కూడా పట్టించుకోలేదు. ఈపీఎస్ పెన్షనర్లకు ఎలాంటి కేటాయింపులు చేయలేదు.

ఫైనాన్షియల్ రంగంలో మరిన్ని సంస్కరణలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, బ్యాంకింగ్ కంపెనీల చట్టం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టాలకు సవరణలుహో తెస్తామని చెప్పడం అనేది భవిష్యత్తులో బ్యాంకింగ్ రంగ ప్రవేటీకరణ కు మార్గం సుగమం చేయడమే. నగరాలు, పట్టణాల మౌలిక సౌకర్యాల అభివృద్ధికి నిధులు కేటాయించని ప్రభుత్వం మరిన్ని సంస్కరణ తీసుకొచ్చేటువంటి ఉద్దేశంలో ఉంది

సామాన్య ,మధ్య తరగతి ప్రజానీకానికి యధా ప్రకారం బడ్జెట్‌లో మొండి చేయి చూపించారు. కోవిడ్ మూలంగా కోట్లాదిమంది ఉపాధి కోల్పోయినా, వారికి ఎటువంటి ఊరట బడ్జెట్‌లో లభించలేదు. ఆదాయపు పన్ను రేట్లలో ఎలాంటి మార్పు చేయకుండా మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచారు. కొత్త పన్ను విధానం లో స్లాబ్స్ మార్చారు. 7 లక్షల ఆదాయం దాకా పన్ను లేదనే ప్రకటన కంటి తుడుపు చర్యే అని బడ్జెట్ పత్రాలు లోతుగా పరిశీలిస్తే మనకు అర్థం అవుతుంది.

దేశంలోని వంద మంది సంపన్నుల దగ్గర రూ 54.12 లక్షల కోట్లు, అందులో ఎగువన వున్న పది మంది శతకోటీశ్వరుల దగ్గర రూ 27.52 లక్షల కోట్లు పోగుబడ్డాయి. శతకోటీశ్వరులపై ఒకే ఒక్క మారు మూడు శాతం పన్ను వేస్తే ఐదు సంవత్సరాలపాటు హెల్త్ మిషన్‌ను నిరాఘాటంగా నిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధుల కొరత వుండదు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20 శాతం పన్ను వేస్తే రూ. 1.79 లక్షల కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లలో 50 లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చని అదానీ, అంబానీలపై ఒకటి, రెండు శాతం పన్ను వేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకారకాల మార్గాలనుహో ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం ఆవేమీ పట్టించుకోలేదు. కుబేరులపై ఎలాంటి అదనపు పన్ను వేయ లేదు. పైపెచ్చు కార్పొరేట్ ల పై సర్ చార్జీ ను 39% నుండి 27% కు తగ్గించారు.

సామాన్య మధ్య తరగతి పై ధరా భారం కొనసాగుతున్నా, ద్రవ్యోల్బణం నివారణకు ఎలాంటి నివారణా చర్యలు లేవు. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగే పరిస్థితి ఉన్నా, దాన్నుంచి సామాన్యులకు ఊరట నిచ్చే ఎలాంటి చర్యను బడ్జెట్ లో ప్రతిపాదించలేదు. ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావనే లేదు. అసంఘటిత రంగ కార్మికుల రక్షణకు,కోట్లాది మంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు నోటి మాటలు తప్ప, కేటాయింపులు లేవు.

రాష్ట్రాలకు చేసే కేటాయింపుల్లోనూ కోతలు పెట్టి సమాఖ్య స్ఫూర్తిపై దాడిని కొనసాగించింది . 14వ ఆర్థిక కమీషన్ రాష్ట్రాలకు 42% నిధులు మంజూరు చేయాలని నిర్దేశిస్తే, 2021-22లో 33.2% నిధులు పంపిణీ చేశారు. ఈ బడ్జెట్ లో కేవలం 30.4% మాత్రమే రాష్ట్రాల వాటాగా ప్రకటించారు. ఒకప్రక్క నెలకు రూ 1,60,000 కోట్లు జి ఎస్ టి వసూళ్ళు పెరిగాయని ఆర్భాటంగా ప్రకటిస్తూ,రాష్ట్రాలకు మాత్రం చట్టబద్ధంగా రావలసిన నిధులను కేటాయించడం లేదు. విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తేనే, అదనంగా అప్పులు చేసుకోవడానికి అనుమతిస్తామని ఇప్పటికే పార్లమెంట్ సాక్షిగా ప్రకటించేసారు.

ఆంధ్రప్రదేశ్ ఊసే ఎత్తని బడ్జెట్ వల్ల ఏపీకి తీవ్ర నష్టం జరిగింది. పోలవరం కింద మునిగిపోతున్న లక్ష కుటుంబాల పునరావాసం, పరిహారంకు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం అత్యంత దారుణం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, విద్యా సంస్థల ఏర్పాటుకు, కడప ఉక్కు పరిశ్రమకు, పెట్రో కెమికల్ కారిడార్ ఏర్పాటు వంటి విభజన హామీలు నెరవేర్చడానికి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోరుతున్న ద్రవ్యలోటు ను పూడ్చడానికి ఎలాంటి చర్యలు లేవు.

ప్రభుత్వ బీమా రంగంపై తన ముప్పేట దాడిని ఈ బడ్జెట్‌లో కూడా కొనసాగించింది. దేశానికి ఏటాహో దాదాపు రూ 4లక్షల కోట్ల మేరకు నిధులు అందించే ప్రభుత్వ బీమా పరిశ్రమకు బడ్జెట్ ప్రతిపాదనలు ఏమాత్రం ఉపయోగకరంగా లేవు. ఎల్. ఐ. సి సంస్థకు, పాలసీ దారులకు భారంగా మారిన బీమా ప్రీమియం పైన అన్యాయంగా విధిస్తున్న 18% GSTను ఏమాత్రం తగ్గించలేదు. ఎప్రిల్ తరువాత తీసుకునే బీమా పాలసీలు ఏడాది ప్రీమియమ్ 5 లక్షలు దాటితే,వాటి మెచ్యూరిటీ పై పన్ను వేసే పద్ధతి ప్రతిపాదించారు. మెడికల్ బీమా పరిమితులు పెంచాలన్న విజ్ఞప్తులను, బీమా రంగానికి ప్రత్యేక టాక్స్ స్లాబ్ ను కల్పించాలన్న బీమా రంగ విజ్ఞప్తులను ఆర్థికమంత్రి ఏమాత్రం పట్టించుకోలేదు.

ప్రభుత్వ రంగ సంస్థలు పుట్టిందే చావడానికన్నట్లు, ప్రస్తుత ప్రభుత్వం వాటి పీక నిములే చర్యలు తీసుకుంటోంది. 2014-19 కాలంలోనే రూ. 2లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రితం ఏడాది బడ్జెట్‌లోహో జాతీయ హైవే అథారిటీ, రైల్వే, చమురు, సహజవాయు సంస్థల ఆస్తులను అమ్మేస్తామని ప్రకటించారు. అణు ఇంధనం, అంతరిక్షం, రక్షణ, రవాణా, టెలికమ్యూనికేషన్లు, విద్యుత్, పెట్రోలియం, బొగ్గు, ఖనిజవనరులు, బ్యాంకింగ్, మైనింగ్, ఆర్థిక సర్వీసుల్లో ప్రభుత్వం నామమాత్రంగా కొనసాగనుంది. ఈ ఏడాది కూడా రూ 60,000 కోట్ల ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఏతా, వాతా బడ్జెట్ ఆసాంతం డిజిటలైజేషన్, గ్రీన్ ట్రాన్సిషన్, కార్పొరైటైజేషన్, ప్రధాన మంత్రి పేరుతో పథకాల ఉచ్చారణ తప్ప వేరేవి లేవు. దేశం ముందున్నహో నిరుద్యోగం,ఉపాధి లేమి, అదుపు లేని ధరా భారం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణత వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించే దృక్కోణం ప్రభుత్వ విధానాల్లో లోపించింది. కనుక, విస్తృత పోరాటాల ద్వారానే,విశృంఖలంగా ముందుకు పోతోన్న ఈ ప్రభుత్వానికి కళ్లెం వేయాలి. ☯

# రిసెర్చ్ & డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఏది...?




## ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా...

సి.వి.రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న తేదీ ఫిబ్రవరి 28నే, 1987 నుంచి మనదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా నేటి సమాజంలో సైన్స్ ఆవశ్యకత, ఆవిష్కరణలు ప్రాధాన్యత, ప్రభుత్వాలు సహకారం అవలోకనం చేసుకుంటే మంచిది.

అనాదిగా భారత విద్యావ్యవస్థలో జ్ఞాన సముపార్జనతో పాటు అనేక ఆవిష్కరణలకు నాంది పలికారు. ఆర్యభట్టు, వరహామిహిరుడు, భాస్కరాచార్యులు, సుశ్రుతుడు గణిత, ఖగోళ, వైద్య శాస్త్రాల్లో అనేక కొత్త విషయాలు ఆవిష్కరణ చేసి, దేశ విదేశాల్లో మనదేశ గొప్పతనాన్ని ఇతర దేశాలకు ప్రచురింప చేసారు. తదుపరి సమాజంలో ఉన్న అసమానతలపై, మూఢనమ్మకాలపై రాజా రామ్ మోహన్ రాయ్, జ్యోతి రావు పూలే, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, అంబేద్కర్ వంటి వారు తమ తమ రచనలు, క్రియలు ద్వారా ప్రపంచానికి నూతన సందేశం ఇచ్చారు. గత శతాబ్దంలో సి.వి.రామన్, జగదీష్ చంద్రబోస్, శ్రీనివాస్ రామానుజన్, యల్లాప్రగడ సుబ్బారావు, హరగోవిండ్ ఖరోనా, మదర్ థెరీసా, అమర్త్యసేన్, అబ్దుల్ కలామ్, కైలాస సత్యార్ధి వంటి వారు వివిధ రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి దేశానికి ఖ్యాతి తెచ్చినారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మన దేశంలో ఉన్న నిరక్షరాస్యత, అంధ విశ్వాసాలను నిర్మూలించడానికి విద్య తోపాటు "సైంటిఫిక్ టెంపర్" కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు రాజ్యాంగంలో నిర్దేశించినారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి వివిధ విశ్వవిద్యాలయాలు స్థాపించారు. ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన ఆవిష్కరణలు చేయాలి అనే భావనతో అంతర్జాతీయ స్థాయిలో మన దేశంలో పౌరులు విజ్ఞాన సముపార్జన చేయాలనే ఉద్దేశంతో ఐఐటీ లు, ఐఐఎం, వైద్య కళాశాలలు ఎయిమ్స్, అంతరిక్ష పరిశోధనా సంస్థలు, లేబరేటరీలు, గ్రంథాలయాలు, అణుశక్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటి అభివృద్ధికి, పరిశోధన లకు తగిన నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అందుచేతనే స్వాతంత్ర్యం వచ్చిన మూడు దశాబ్దాల కాలంలోనే అనేక ఇనుము ఉక్కు కర్మాగారాలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ కేంద్రాలు, వైద్య పరీక్షలు, ఆసుపత్రులు, అంతరిక్ష పరిశోధనా సంస్థలు ఏర్పాటు చేసుకోగలిగాం. ముఖ్యంగా ఇందిరాగాంధీ హయాం లోనే అణుపరిక్షలు నిర్వహించి నాము. రోదశిలోకి తొలి ఉపగ్రహం ఆర్యభట్టు ప్రయోగించినాము. రాకేష్ శర్మను అంతరిక్షంలోకి పంపగలిగాము. పోలియో రహిత దేశంగా భారత్‌ను నిలపగలిగాము. స్వదేశీ పరిజ్ఞానంతో నేడు అంతరిక్షంలోకి వివిధ శాటిలైట్స్ ను పంపగలుగు తున్నాము. వందే భారత్ రైళ్లు కూడా స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్నాయి. ఇతర దేశాల ఉప గ్రహాలను కూడా విజయవంతంగా రోదశిలోకి పంపగలుగు తున్నాము. దీనికంతటికీ కారణం ప్రభుత్వాలు, పాలకులు విద్య, వైద్యానికి ఎక్కువ నిధులు ప్రాధాన్యత ఇచ్చుటయే... అదేవిధంగా పరిశోధనలకు, అభివృద్ధికి (ఆర్ అండ్ డి) ఎక్కువగా నిధులు మంజూరు చేయుట జరిగింది. నేషనల్ సైన్స్ కాంగ్రెస్ సదస్సులు ద్వారా అనేక విషయాలు చర్చలు జరిపి, విజ్ఞానాన్ని సమాజానికి అందించేవారు. ముఖ్యంగా పి.ఎమ్.భార్గవ్ చేసిన కృషి మరువలేనిది.



ఐ. ప్రసాదరావు
UTF నాయకులు, తూర్పుగోదావరి జిల్లా

సాధారణంగా మానవ మనుగడ, అభివృద్ధి ఈ సమాజంలోని అసమానతలను ఎదుర్కొనుట ద్వారా, ఏమిటి..? ఎందుకు...? ఎలా..? అని ప్రశ్నించుకొనుట ద్వారా, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడుట ద్వారా సాధ్యమవుతుంది అని గ్రహించాలి. అందుచేతనే వీరేశలింగం, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, అంబేద్కర్, పూలే, సి.వి.రామన్, జగదీష్ చంద్రబోస్, అబ్దుల్ కలాం, కైలాష్ సత్యార్ధి, శకుంతలాదేవి, నాయుడమ్మ, వారి వారి రంగాల్లో అద్భుతమైన ఆవిష్కరణలు ద్వారా సమాజానికి నూతన తేజస్సును ఇవ్వగలిగారు. అదే సమయంలో దేశాధినేతలు రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్, టెక్నాలజీ, విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. విశ్వ విద్యాలయాల్లో నూతన కోర్సులు, సబ్జెక్టులు

ప్రవేశపెట్టారు. విజ్ఞానవంతులను, అనుభవం నైపుణ్యాలు ఉన్న వారిని యూనివర్శిటీ ఛాన్సలర్‌గా నియమించేవారు. స్వయం ప్రతిపత్తిగా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, యుజిసి, యన్.సి.ఈ. ఆర్.టి, యస్.సి. ఈ.ఆర్.టి వంటి సంస్థలు పనిచేసే విధానం ఉండేది. అందుచేతనే ఆ సమయంలో అనేక మంది మేధావులు డాక్టర్లు ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు దేశంలో ఉద్భ వించారు. ప్రజలకు దేశానికి సేవ చేసి, పేరు ప్రఖ్యాతులు పతకాలు సాధించారు.

అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రమోట్ చేయడానికి బదులు, కాషాయికరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పాఠ్యాంశాల్లో మత పరమైన అంశాలు, దేశభక్తి పేరుతో వాస్తు, సంస్కృతం వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. యూనివర్సిటీల్లో చదువుకున్న విద్యార్థుల్లో కూడా మత, భాషా, ఆహార పదార్థాలకు సంబంధించిన వివిధ ఘర్షణలు చోటు చేసుకునే విధంగా ప్రభుత్వాలు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు కనపడుతుంది. అధికార పార్టీ నాయకులకు, పార్టీ సిద్ధాంత అనుచరులకు యూనివర్సిటీల్లో పెద్ద పీట వేస్తూ మత పరమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యను అందించేందుకు కృషి చేయుట జరుగుతుంది. భారత రాజ్యాంగం ఆశయాలైన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యత కలిగించే రీతిలో పాఠ్యాంశాలు తయారు చేస్తున్నారు. ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలు అన్నియు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతుంటే, దీనికి భిన్నంగా మనదేశంలో యన్.ఈ.పి–2020 ద్వారా భారత సమాజాన్ని తిరోగమనం వైపు పయనించేటట్లు చేయుట బాధాకరం. అన్నిటికంటే ముఖ్యంగా విద్యను కమిర్షలైజేషన్, కమ్యునైలేజేషన్, కార్పోరేటీకరణ చేస్తూ, ఇంకా అసమానతలను పెంచే విద్యను అందించేందుకు కృషి చేయుట జరుగుతుంది. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత తక్కువుగా ఇస్తున్నారు.

బడ్జెట్లో నిధులు కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయిట లేదు. నూతన పరిశోధనలకు కనీసం రిసెర్చ్ పేపర్స్ సమర్పించే వారి సంఖ్య కూడా అతి తక్కువగా ఉండుట గమనార్హం. పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అందుచేతనే "నోబెల్ బహుమతి" గ్రహీతలు మనదేశం నుంచి ఇటీవల కాలంలో ఉండుటలేదు. ఇకనైనా పాలకులు గ్రహించాలి. కొద్ది పాటి సహాయం ప్రభుత్వాలు అందిస్తే ఎంత అద్భుతమైన ఆవిష్కరణలు జరుగుతాయో... తాజాగా కరోనా వైరస్ టీకాలు మన భారత్ బయోటెక్ కంపెనీ "కోవాక్సిన్" తయారు చేయడం ద్వారా తేటతెల్లమైంది. అంతేగాని కరోనా వైరస్ వచ్చిన సమయంలో గంగలో మునగండి, గోమూత్రం తాగండి వంటివి ప్రచారం చేయడం ద్వారా ఎంత నష్టం వాటిల్లిందో మనం అందరం ప్రత్యక్షంగా చూసాం.

ఇటువంటి మూఢ నమ్మకాలను ప్రచారం చేయడం పాలకులకు, ప్రజాప్రతినిధులకు తగని పని. పాలకులు ప్రభుత్వాలు పౌరులను వివేచనా పౌరులుగా తీర్చి దిద్దాలి. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలుపై సైన్స్ ఆధారంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎదుర్కొనే విధంగా ప్రోత్సహించాలి. యూనివర్సిటిల్లో ఆధునిక కాలంలో దేశ ప్రజలకు అదే సమయంలో అంతర్జాతీయ స్థాయిలో భారతీయులు విజ్ఞానంతో జీవించే విధంగా నూతన కోర్సులు సబ్జెక్టులు ప్రవేశపెట్టాలి. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత ఎక్కువుగా ఇవ్వాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు డబ్బులు సంపాదించే చదువులకే ప్రాధాన్యత ఇచ్చే స్థితి నుంచి బయటపడాలి. సమాజానికి, దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా, రిసెర్చ్ చదువులను ప్రోత్సహించాలి. మత మూఢ విశ్వాసాలను, ఆచారాలను విడిచి పెట్టడం నేర్పాలి. అందరూ సమానమే అనే భావన అందరిలో రావాలి. కుల మత జాతి లింగ బేధం లేకుండా అందరూ కలిసి ఉండే తత్వాన్ని ప్రోత్సహించాలి. దీనికి కారణమయ్యే విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, నైపుణ్యాలు ఉండే విద్య అందించాలి. సృజనాత్మక ఆలోచనలు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు అవసరమయ్యే ఆవిష్కరణలు చేయడానికి వీలుగా నేటి విద్యార్థులకు రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్, టెక్నాలజీ విద్యకు, సామాజిక శాస్త్రాలకు, వైద్య విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. విద్య, వైద్య రంగాలకు ఏ ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తారో , ఆ దేశాలు అన్నియు ప్రపంచంలో అన్నింటా ముందంజలో ఉంటాయి అని నేటి పాలకులు గ్రహించుటయే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం పరమార్థం..."ప్రపంచ మానవ శ్రేయస్సు కోసమే సైన్స్" అనే థీమ్ తో ఈ సంవత్సరం మన దేశంలో జరుపుకుంటున్న జాతీయ సైన్స్ దినోత్సవం ఆశయం నెరవేరుతుంది.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **– సంపాదకవర్గం**

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com



**ప్రశ్న** : నేను పాత పెన్షన్‌లో ఉన్నాను. ఎన్‌పిఎస్‌లో పెట్టుబడి పెట్టి ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చా?

**- బి.శ్రీరామమూర్తి, చిత్తూరు**

**జవాబు** : పొందవచ్చు. ఎవరైనా ఎన్‌పిఎస్‌లో పెట్టుబడి పెట్టి సెక్షన్ 80సిసిడి 1(బి) ప్రకారం గరిష్టంగా 50వేల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి భార్యకు విడాకులిచ్చారు. ఆమెకు కొంత మొత్తం భరణంగా చెల్లిస్తున్నారు. ఆ మొత్తం ఆదాయపు పన్ను నుండి మినహాయింపు పొందవచ్చా? అదే విధంగా ఆమెకు ఆ మొత్తం పన్ను లెక్కించబడు ఆదాయంగా పరిగణించబడుతుందా?

**- బి.కేశవులు, రాజమండ్రి**

**జవాబు** : **భరణం చెల్లించే వారు ఎలాంటి మినహాయింపు పొందలేరు. భరణం పొందేవారు ఆ మొత్తాన్ని ఏక మొత్తంగా తీసు కుంటే పన్ను లెక్కింపదగు ఆదాయం క్రిందకు రాదు. నెలవారీ భరణం పొందుతుంటే పన్ను లెక్కించదగిన ఆదాయంగా పరిగణించబడుతుంది. అయితే పిల్లల కోసం, తదితర కొన్ని అంశముల కోసం పొందుతుంటే పన్ను విధించే ఆదాయం క్రిందకు రాదు.**

**ప్రశ్న** :
1. 2000 డిఎస్‌సి వారు మొదటి రెండు సం॥లలో 30 రోజులు అర్ధవేతన సెలవు పొందవచ్చా?
2. గుండె శస్త్ర చికిత్సకు ఇచ్చు 6 నెలల సెలవు వారి అర్ధ జీతపు సెలవు ఖాతాలో నిల్వ వుండాలా? నిల్వలేకపోయినా ఇస్తారా?

**- తుమ్మరాజు సీతారాం, ఇందుపల్లి**

**జవాబు** :
1. **జిఓ నం.40 విద్య తేదీ 11.05.2006 ప్రకారం అప్రెంటిస్ కాలంలో వాడుకునే 30 రోజుల అర్ధ జీతపు సెలవును రద్దు చేశారు. వీరు 2000 డీఎస్సీ కనుక ఈ జీవో రాకముందే అప్రెంటిస్‌గా పని చేసినందున ఆ కాలంలో ఎఫ్ ఆర్ 104 ప్రకారం 30 రోజులు అర్ధ జీతపు సెలవు వాడుకునే అవకాశం ఉంది. అయితే ఈ సెలవు నిలవ ఉండదు. సాధారణంగా వచ్చే సంవత్సరానికి 20 రోజులు అర్ధ జీతపు సెలవు మాత్రం వాడుకోకపోతే నిల్వ ఉంటుంది.**
2. **తప్పనిసరిగా అర్ధజీతపు సెలవు ఖాతాలో నిల్వ యుండాలి. ఏ సెలవు లేని సందర్భంలో లీవ్ నాట్ డ్యూ మంజూరు చేయవచ్చు.**

**ప్రశ్న** : ఇక ఉపాధ్యాయుడు ప్రమోషన్ వద్దని రాసిస్తే తదుపరి అతని పేరు ఎప్పుడు పరిగణనలోకి తీసుకోవాలి?

**- ఆర్.భవాని, విశాఖపట్నం**

**జవాబు** : **జిఓ ఎంఎస్ నం.145; తేదీ.15.06.2004 ప్రకారం మొదటిసారి పదోన్నతి వద్దనుకుంటే సెలక్షన్ పోస్ట్ అయితే తదుపరి ప్యానల్‌లో చేర్చాలి. నాన్ సెలక్షన్ పోస్ట్ అయితే ఒక సంవత్సరం తదుపరి మాత్రమే అతనిని లిస్ట్‌లో చేర్చవచ్చు.**

**ప్రశ్న** : ఫిబ్రవరి నెల జీతాల బిల్లుతో పాటు ఫారం 16 జత చేయవలసి వుంటుందా?

**- బి.గోపి, అమలాపురం**

**జవాబు** : **అవసరం లేదు. ఆదాయపు పన్ను లెక్కింపు పట్టిక జతపరిస్తే సరిపోతుంది.**

**ప్రశ్న** : నేను కొంత మొత్తం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసాను. దానిపై వచ్చే వడ్డీకి పన్ను చెల్లించాలా? అలాగే సేవింగ్స్ ఖాతాలో వచ్చే వడ్డీకి పన్ను చెల్లించాలా?

**- సిహెచ్. నరసింహారావు, తణుకు**

**జవాబు** : **మీరు సీనియర్ సిటిజన్ కాకపోతే ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చే వడ్డీకి పన్ను చెల్లించాలి. సేవింగ్స్ ఖాతాలో వచ్చే వడ్డీకి 10వేల వరకు మినహాయింపు వర్తిస్తుంది. మీరు సీనియర్ సిటిజన్ అయితే సేవింగ్స్ ఖాతా మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై వచ్చే వడ్డీ మొత్తం 50వేల వరకు మినహాయింపు వర్తిస్తుంది.**

**ప్రశ్న** : ఒక సంవత్సరం పాత విధానంలో పన్ను లెక్కింపు చేసుకొని మరొక సంవత్సరం నూతన విధానంలో పన్ను లెక్కింపు చేసుకోవచ్చా.

**- ఎస్.డి. నెల్సన్, కడప**

**జవాబు** : **చేసుకోవచ్చు. ఆ మేరకు మీ అధికారికి సమాచారం ఇవ్వవలసి ఉంటుంది.**

**ప్రశ్న** : గృహ నిర్మాణం కోసం తీసుకున్న ఋణంపై రూ. 350000/-ల వరకు మినహాయింపు పొందవచ్చు అంటున్నారు. వాస్తవమేనా? వివరించగలరు.

**- కె.నరహరి కుమార్, ఏలూరు**

**జవాబు** : **గృహ నిర్మాణం కోసం తీసుకున్న ఋణంపై సెక్షన్ 24 (బి) ప్రకారం 2 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. దీనికి అదనంగా కొన్ని షరతులతో మరొక లక్షా యాభైవేల వరకు పన్ను మినహాయింపు పొంద వచ్చు. అవి (1) ఋణం 1-4-2019 నుండి 31-3-2021లోపు పొంది వుండాలి. (2) ఇంటి ఖరీదు 45 లక్షలకు మించరాదు. (3) ఋణం మంజూరయ్యే నాటికి ఋణగ్రహీతకు స్వంత ఇల్లు ఉండరాదు.**

డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ




# సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కోనసీమ జిల్లా కౌన్సిల్ సమావేశాలు జనవరి 29న మండపేటలోని సూర్య కన్వెన్షన్ హోటల్‌లో జరిగాయి. తొలుత పతాకావిష్కరణ జరిగింది. యుటియఫ్ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు ప్రారంభోపన్యాసం చేసారు. సమావేశాలకు జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులు పి.సురేంద్రకుమార్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. అనంతరం జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.టి.ఎ.ఎస్.సుబ్బారావు అధ్యక్షతన చైతన్య సదస్సు జరిగింది.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి యుటియఫ్ చేస్తున్న కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పోరాటాల ద్వారానే హక్కులు కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాల పట్ల పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

మరొక పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. సమస్యలపై శాసనమండలిలో పోరాడతామన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని, జిపిఎస్‌ను అంగీకరించబోమని స్పష్టం చేసారు. పెండింగ్ ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు డి.వి. రాఘవులు, జి.ప్రభాకరవర్మ, మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రవికుమార్, యుటియఫ్ పెన్షనర్స్ కమిటీ కో-కన్వీనర్ గంటి వీర్రాజు, అమలాపురం ఉప విద్యాశాఖాధికారి పి.సారెంరాజు, ఎంఇఓ ఎస్.రామచంద్రరావు ప్రసంగించారు.

సమావేశంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి టి.రవిచక్రవర్తి, రాజమండ్రి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.విజయగౌరి, కోశాధికారి వి.వి.ఎస్.ఎస్.ప్రసాద్, ఏలూరు జిల్లా ప్రధానకార్యదర్శి పి.వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

నూతన కమిటీ : గౌరవాధ్యక్షులు ఎం.టి.వి.ఎ.ఎస్.సుబ్బారావు, అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులు పి.సురేంద్రకుమార్, పి.ఎస్.సరోజిని, ప్రధానకార్యదర్శి ఎస్.జ్యోతిబాసు, కోశాధికారి కె.సురేష్‌కుమార్, కార్యదర్శులు జి.వి.రమణ, వై.మురళీమోహన్, టి.దుర్గాప్రసాద్, ఎం.ప్రదీప్ కుమార్, పి.శ్రీనివాస రావు, సిహెచ్.కేశవరావు, పి.మురుగేశ్వరరావు, ఆర్. శ్రీనివ్సాసర, వై.వి.ఎస్.ఎన్.బాలాజీ, జి.రాజు, ఏ.కాశీ విశ్వేశ్వర రావు, జి.సీతాదేవి, కె.లతా.

ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, సభ్యులు పి.వి.వి. విశ్వప్రసాద్, ఎస్.శ్రీనివాస్, కె.గోపాలకృష్ణా రెడ్డి, పి.శ్రీనివాస్.

రాష్ట్ర కౌన్సిలర్స్ : బి.చంద్రకళా, టి.విజయకృష్ణా, ఆర్. అప్పలస్వామి, సిహెచ్.మేరీ రౌత్, టి.చిట్టిబాబు, ఎస్.ఎస్. మూర్తి, కె.శ్రీనివాస్, వై.వి.వి.రమణ

ఫ్యామిలీ వెల్‌ఫేర్ డైరక్టర్స్ : ఎన్.విశ్వనాథ్ (సెక్రటరీ), కె. సురేష్ (కోశాధికారి), డైరక్టర్స్ : జి.పెద్దిరాజు, బి.సిహెచ్.ఎన్. మల్లిఖార్జునరావు, ఎస్.వి.ఎస్.ఎన్.ప్రసాద్, జి.సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాసరావు, పి.వి.జి.ఎస్.ఎన్.మూర్తి, జి.మునిరెడ్డి, పి. గుణవంతుడు.

పార్ట్ -3

# బడి బయట పాఠాలు

## (సాక్ష్యం)



సి. వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ప్రజలు ప్రాణాపాయములో ఉన్న వారిని రక్షించడానికి ఎందుకు జంకుతారు? కోర్టులో సాక్ష్యం చెప్పడానికి ఎందుకు ముందుకు రారు? ప్రజలు బాధ్యత లేనివారా! కానే కాదు. పోలీసులతో తాము ఎదుర్కోబోయే ఇబ్బందులే ఇందుకు కారణం. ఇందుకు సంబంధించి నేను ఎదుర్కొన్న ఒక సంఘటన వివరిస్తాను...

ఇది నలభై ఐదు సంవత్సరాల నాటి సంగతి. అప్పుడు నా వయస్సు ఇరవై ఐదు సంవత్సరాలు ఒక పల్లెటూరు హైస్కూల్లో తెలుగు పండితుడిగా పనిచేస్తున్నాను.

నేను పనిచేస్తున్న పల్లెటూరులో జనం రెండు వర్గాలుగా విడిపోయి కొట్టుకొంటున్నారు. ఊళ్లో పోలీసు క్యాంపు ఉంది. నా ఇల్లు సరిగ్గా రెండు వీధులు కలసే చోట మధ్యలో ఉంది.

ఒక రోజు సాయంకాలం బడినుండి ఇంటికొచ్చేటప్పటికి కాలు విరగ్గొట్టి ఒక మనిషిని నా ఇంటి ముందు పడేసి పోయారు. జనం భయంతో దూరం దూరంగా ఉన్నారు.

ఇంతలో పోలీసులు వచ్చి ఆ మనిషి కాలికి కట్టు కట్టి ఒక మంచంపై పండబెట్టుకొని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ కట్టు కట్టడానికి కావలసిన గుడ్డ, వెదురు బద్దలు నేను ఇచ్చాను. ఇదే నేను చేసిన నేరం.

మూడోరోజు పోలీసు రైటరు వచ్చి చుట్టు ప్రక్కల విచారించి స్టేట్‌మెంటు తయారు చేసాడు. ఆ స్టేట్‌మెంట్‌లో నేనిచ్చిన గుడ్డ వెదురుబద్దల సంగతి కూడా రాసుకొన్నాడు.

నెల రోజులకు కోర్టు నుండి సమను వచ్చాయి సాక్ష్యం చెప్పమని. నేను పరాయి ఊరి వాడిని ఈ కేసుతో నాకేమిటి సంబంధం – అయినా సాక్ష్యం చెప్పాలని నిర్ణయించుకున్నాను.

విచారణ రోజు కోర్టుకు వెళ్లాను. కోర్టు క్లర్కుల దగ్గరకెళ్లి నేను ప్రభుత్వ ఉద్యోగిని. హాజరైనట్టు నమోదు చేసుకోంది. హాజరైనట్లు ఒక సర్టిఫికేటు ఇవ్వండి అని అడిగాను. వాళ్లు నావైపు చూసి ఒక పిచ్చి నవ్వు నవ్వి అలాగే అన్నారు.

సాయంకాలం వరకు వాళ్ల చుట్టూ తిరిగాను. నా సాక్ష్యమూ తీసుకోలేదు. నేను హాజరైనట్లు ఎలాంటి సర్టిఫికేటు ఇవ్వలేదు. కేసును ఓ నెలకు వాయిదా వేసారు.

మరో నెలకు కోర్టుకు వెళ్లాను. కేసుకు సంబంధించిన ఎస్సై నన్ను పోలీసు స్టేషనుకు తీసుకెళ్లాడు. నేనిచ్చిన స్టేట్‌మెంట్ అంటూ ఒక కాగితం చదివి వినిపించాడు. ఇందులో ఉన్నట్లు సాక్ష్యం చెప్పాల న్నాడు. అందులో కొందరి పేర్లు ఉన్నాయి. ఆ పేర్లు గలవాళ్లు కొట్టి పారిపోతూ ఉంటే నేను చూసినట్లు ఉంది అందులో...

"సార్ నేను ప్రభుత్వ ఉద్యోగిని. అందున పరాయి ఊరి వాడిని. చూసినా సాక్ష్యం చెప్పరు. చూడని విషయం చూసినట్లు అబద్ధపు సాక్ష్యం ఎలా చెబుతాను అని ప్రశ్నించాను.

బొక్కలో తోస్తా అని బెదిరించాడు. భయపడ్డాను. ఏమీ మాట్లాడకుండా బయటకొచ్చాను.

బాధ్యత, కర్తవ్యం నన్ను కట్టిపడేసి ఇంత కాలం భారం మోసాను. ఒక సాక్షి ఎడల ఉండాల్సిన కనీస మర్యాదలివ్వని – వ్యవస్థలకు నేను సహకరించనవసరం లేదు అని నిర్ణయించుకొన్నాను.

సమన్లు వస్తూనే ఉన్నాయి. నేను తీసుకోలేదు. జనం కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయారు. జనం రాజీపడీ రెండు వర్గాల ప్రజలు కలిసి ఒకే ట్రాక్టర్లో కోర్టుకు పోతున్నారు.

ఇప్పుడు చెప్పండి మనుషులు అనుభవం నేర్పిన పాఠాలు నేర్చు కొంటారా? బడిలో పుస్తకాల్లో ఉండే పాఠాలు నేర్చుకొంటారా?

మంచి పోలీసులు ఉండవచ్చు. గొప్ప న్యాయ మూర్తులు ఉండ వచ్చు. ఇది వ్యక్తులకు సంబంధించిన విషయంగాదు. మొత్తం వ్యవస్థకు సంబంధించిన విషయం.

మనం మంచి రాజ్యాంగం, మంచి న్యాయ శాస్త్రం రాసుకొని ఉండవచ్చు. వాటిని పిల్లలకు పాఠాలుగా చెబుతూ ఉండవచ్చు. చట్టాలున్నాయి సరే అవి ఎలా అమలు జరుగుతున్నాయో, ఎవరు ఎలా ఉపయోగించుకొంటున్నారో జరుగుతున్న నిజాలు కావాలి. పిల్లలకు చెప్పాలి. ఈ వ్యవస్థలు మనం తయారు చేసుకొన్నవి. అవి ప్రజలకు వ్యతిరేకంగా మారితే సరి చేసుకోవలసిందీ మనమే.

మనం తయారు చేసుకొన్న ఈ వ్యవస్థలన్నీ ప్రకృతిలో ఒక భాగమని మార్చలేనంత సహజమైనవని నమ్ముతున్నాం.

అసలు న్యాయం డబ్బుతో కొనుక్కొనేదేమిటి? అనే ప్రశ్నే మనకు రాదు. అంతగా బందబారిపోయాం.

ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో ఈ వ్యవస్థలో జరుగుతున్న తప్పుల గురించిన స్పృహ ఉంటేనే కదా మార్పును గురించి ఆలోచిస్తారు.

అందుకే ఉపాధ్యాయులు పాఠాలకు కొనసాగింపు పాఠాలుగా బయట జరుగుతున్న సంగతులూ చెప్పాలి. ఇది ఉపాధ్యాయుల బాధ్యత – ఉపాధ్యాయులకూ వాక్ స్వాతంత్ర్యం ఉంది. ఉద్యోగులు పౌర వ్యవస్థలో ఒక భాగం.

ఇప్పుడు పోలీసు వ్యవస్థను వ్యతిరేకించడం గాదు కావలసింది. దాన్ని ఎలా మార్చుకోవాలో ఆలోచించుకోవాలి. ప్రజలకు అనుకూలంగా మార్చుకోవాలి.

# ఉద్యమ అభ్యర్థులనే శాసనమండలికి పంపిద్దాం...

2023 మార్చిలో మరో దఫా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. తూర్పు, పశ్చిమ రాయలసీమ నాలుగు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ స్థానాలతో బాటు ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ స్థానం కలిపి మొత్తం 5 స్థానాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో విద్యారంగ పరిరక్షణ, ప్రజాస్వామిక హక్కుల కోసం జరిగే ఉద్యమాలకు అండగా నిలిచే అభ్యర్థులనే గెలిపించాలని యుటియఫ్ రాష్ట్ర సంఘం విజ్ఞప్తి చేస్తోంది.

శాసనమండలి ఒక మేధావుల సభ. ఈ సభకు ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యేవారు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, చేసే చట్టాలు విశ్లేషించేగలిగేవారుగా, ప్రజా ప్రయోజనాల కోసం నిలబడేవారుగా ఉండాలి. మధ్యతరగతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ సమస్యలపై స్పష్టమైన అవగాహనతో బాటు సామాజిక స్పృహ కలిగిన వారుగా ఉండాలి. అలాంటి అభ్యర్థులనే యుటియఫ్ ఇప్పటివరకు బలపరిచింది. గెలిపించింది.

శాసనమండలి పునరుద్ధరణ తర్వాత తొలిసారిగా నిర్వహించిన ఎన్నికల్లో యుటియఫ్ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కె.నాగేశ్వర్, ఎం.వి.ఎస్.శర్మ, వి.బాలసుబ్రహ్మణ్యం, కె.ఎస్.లక్ష్మణ రావు, జార్జి విక్టర్ యుటియఫ్ బలపరిచిన మొత్తం 7మంది ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. వీరంతా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారు, ఉద్యమ నేపథ్యం కలిగిన వారు. వీరంతా కలసి "ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్"గా ఏర్పడి అనునిత్యం ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గానికి, వారి ఉద్యమాలకు అండగా నిలిచారు. నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజాఉద్యమాల వాణిని శాసనమండలిలో వినిపించారు.

తర్వాత కాలంలో యుటియఫ్ బలపరచిన డా॥ ఎం.గేయానంద్, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీలు కూడా పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. వీరే కాక ఇతర సంఘాల నాయకులు కత్తి నరసింహారెడ్డి, పాకలపాటి రఘువర్మలను సైతం యుటియఫ్ బలపరచి గెలిపించింది. వీరు స్వతంత్ర ఎమ్మెల్సీలుగా వుంటూనే పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలసి పనిచేస్తున్నారు. మన ఎమ్మెల్సీలు ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ముఖ్య మంత్రి ఎవరైనా శాసన మండలిలో ప్రజా సమస్యలను ప్రతిభా వంతంగా వాదించారు. అవసరమై నప్పుడు ఆ,యా ప్రభుత్వాధి నేతలను నిలదీసారు.

2009లో వేలాది ప్రమోషన్లు సాధించడం, అప్రెంటీస్ సర్వీస్‌కు పెన్షన్, నోషనల్ ఇంక్రిమెంట్లు, అప్రెంటీస్ విధానం రద్దు, గిరిజన మున్సిపల్ టీచర్ల సర్వీస్ రూల్స్, వీరితోబాటు ఎయిడెడ్ టీచర్లకు 010 హెడ్ ద్వారా జీతాలు, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్, కెజిబివి, అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు, రెసిడెన్షియల్ పాఠశాలల టీచర్ల సమస్యలతో బాటు, జూనియర్ డిగ్రీ కాలేజీల లెక్చరర్ల సమస్యల పరిష్కారంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కృషి ప్రధానంగా వుంది. కాంట్రాక్ట్ లెక్చరర్లకు ప్రతి సంవత్సరం రెన్యువల్‌తో బాటు మినిమమ్ టైమ్ స్కేల్ రప్పించడంలో ప్రధాన భూమిక వహించారు. ప్రవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు మండలిలో ప్రస్తావించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేసారు.

క్లస్టర్ విధానాన్ని వ్యతిరేకించి ప్రతి పంచాయితీలో 5గురు టీచర్లతో కూడిన మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు కృషి చేసారు. తాజాగా నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగం కుదింపుకు వ్యతిరేకంగా బస్సుయాత్ర చేపట్టి ప్రాథమిక పాఠశాలలను రక్షించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకై జరిగిన ప్రతి పోరాటంలోనూ ముందుండి పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ, టిటిడి ఉద్యోగులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు ఎక్కడ ఏ ఉద్యమాలు జరిపినా వారికి అండగా నిలిచారు. వారి ప్రజాస్వామ్య హక్కుల కోసం కృషి చేసారు.

ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా విభజించబడిన తర్వాత రాష్ట్రాల పరిస్థితుల్లో అనేక మార్పులు వచ్చాయి. విద్యా వైద్య రంగాలతో బాటు ప్రతి రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వాలు తీసుకుపోతున్నాయి. రెగ్యులర్ ఉద్యోగుల కల్పన తగ్గిపోయింది. ఔట్‌సోర్సింగ్ విధానం పెరిగిపోయింది.

పాత పెన్షన్ విధానం అమలులోకి తెస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత మరో పెన్షన్ స్కీమ్ అమలు చేస్తానంటూ ఉద్యోగులను మోసపుచ్చుతున్నారు. అంటే మన రాష్ట్రంలో భవిష్యత్‌కు భద్రత లేని ఉద్యోగాల కల్పన మాత్రమే జరుగుతున్నది.

రాష్ట్రానికి తెస్తున్న అప్పులు అభివృద్ధికి కాక సంక్షేమ పథకాల పేరిట ఖర్చు చేస్తూండడంతో ఆర్థిక పరిస్థితి క్షీణించింది. అప్పుల భారం పెరిగింది. అభివృద్ధి కొరవడింది. ఉద్యోగులకు చెల్లించవలసిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ, డిఏ అరియర్లు, సరండర్ లీవుల పేరిట చెల్లించవలసిన బకాయిలే 3వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. చివరకు ఉద్యోగుల జీతభత్యాలు సైతం 1వ తేదీన చెల్లించలేని స్థితి ఏర్పడింది.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా ప్రజాస్వామ్యయుతంగా తమ డిమాండ్ల కోసం ఉద్యమించే సంఘాలను ప్రభుత్వం అణచివేయడం, వేధించడం రాష్ట్రంలో నిత్యకృత్యంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ముందుకు వచ్చాయి. సాధారణంగానే ప్రవేట్ విద్యా సంస్థల యాజమానులు, కార్పొరేట్ శక్తులు ఎన్నికల బరిలో నిలబడుతున్నారు. అధికార పార్టీ అండదండలతో అర్హులు కానివారిని ఓటర్లుగా వేలాదిమందిని చేర్పించి కుతంత్రాలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. ప్రభుత్వ అధికారులు సైతం వీరికి అండగా నిలవడం గమనార్హం.

ఉపాధ్యాయ సంఘాల అనైక్యతను ఉపయోగించుకుని ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కార్పొరేట్ శక్తులు, ఉద్యమ నేపథ్యం లేనివారి పనితీరు ఎలా వుంటుందో మనందరకూ అనుభవమే. ఈ శక్తులే ఈ ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తున్నాయి. ఇలాంటి వారిని నిరోధించ వలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉంది.

అందుకే మన హక్కుల కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం నిత్యం ప్రజల్లో ఉండి పోరాడే ఉద్యమ నాయకులనే ఎమ్మెల్సీలుగా ఎన్నుకుందాం. శాసనమండలికి పంపిద్దాం. మన వాణిని చట్టసభల్లో వినిపిద్దాం.


పొక్కిరెడ్డి బాబురెడ్డి
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి - తూర్పు రాయలసీమ
మీగడ వెంకటేశ్వర రెడ్డి
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి - తూర్పు రాయలసీమ
PDF
బలపరిచిన అభ్యర్థులకు
మొదటి ప్రాధాన్యత
ఓటు వేసి
గెలిపించ ప్రార్థన
కోరెడ్ల రమాప్రభ
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి - ఉత్తరాంధ్ర
1
కత్తి నరసింహారెడ్డి
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి - పశ్చిమ రాయలసీమ
పోతుల నాగరాజు
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి - పశ్చిమ రాయలసీమ




# ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధమవ్వాలి

ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం అవ్వాలని ఎంఎల్‌సిలు షేక్ బాబ్జీ, ఇళ్ల వెంకటేశ్వరరావు పిలుపు ఇచ్చారు. మండలంలోని దివాన్ చెరువు డివిబి రాజు టౌన్ షిప్ రాజేశ్వరీ కళ్యాణ మండపంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.జయకర్ ఆధ్వర్యంలో జనవరి 22న నిర్వహించారు.

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాలల విలీనం పేరుతో కుదింపు చేసే కుట్ర ఉందన్నారు. ఒక లక్షా 86 వేల ప్రభుత్వ పాఠశాలలను ఒక లక్షకు కుదించడానికి ప్రణాళికలు రచించిందన్నారు. సింగిల్ మీడియంగా ఉంచాలనే ఉద్దేశంతో మాతృభాషలో బోధనను విద్యార్థులకు దూరం చేస్తోందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఒక కిలోమీటర్ దూరంలో పాఠశాలలను విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, మూడు కిలోమీటర్ల దూరంలోని పాఠశాలలను విలీనం చేసి, విద్యార్థులను ప్రాథమిక విద్యకు దూరం చేస్తోందన్నారు. జిఓ నెంబర్ 117, 85లపై హైకోర్టులో వ్యాజ్యాలు ఉండగా వాటి పరిష్కారానికి కృషి చేయకుండా వేర్వేరు పేర్లతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలను చేపట్టడం చాలా అన్యాయం అన్నారు. సిపిఎస్‌పై ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పిఆర్‌సి బకాయిలను ఉద్యోగుల రిటైర్మెంట్ తర్వాత ఇస్తామనడం చరిత్రలో ఎప్పుడూ లేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని, ప్రభుత్వ విద్యాసంస్థలను రక్షించుకోవడానికి రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పదోన్నతుల సర్దుబాటులో చాలా అసంబద్ధాలు ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా పదోన్నతులు నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్వహించి సాధించేవరకు పోరాటం చేస్తామన్నారు. తొలుత జాతీయ పతాకం, యుటిఎఫ్ పతాకం, ఎస్‌టిఎఫ్ఐ పతాకాలను ఆవిష్కరించారు. అమరజీవులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్యనారాయణ రాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు టి.వెంకట్రావు, జి.చిట్టిబాబు ఎం.భాస్కరరావు, కె.రామం, జి.అప్పారావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పి.జయకర్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షునిగా వి.శంకరుడు, అసోసియేట్ అధ్యక్షులుగా ఐ.రాంబాబు, ఎమ్.విజయగౌరి, ప్రధాన కార్యదర్శిగా ఎ.షరీఫ్, కోశాధికారిగా ఇవివిఎస్ఆర్.ప్రసాద్, కార్యదర్శులుగా ఇ.శ్రీమణి జెవి.సుబ్బారావు, వి.వెంకటరమణ, ఎం.మహాలక్ష్మి, డివివి.సత్యనారాయణ, ఎస్‌వివి.తాతారావు, ఎన్.రవిబాబు, కె.రమేష్‌బాబు, ఎం.రవి, డి.మనోజ్ కుమార్, సిహెచ్ఎస్ఎస్. మనోహర్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన కమిటీ : గౌరవాధ్యక్షుడు వి.శంకరుడు, అధ్యక్షుడు పి.జయకర్, అసోసియేట్ అధ్యక్షులు ఐ.రాంబాబు, ఎం. విజయగౌరి, ప్రధానకార్యదర్శి ఎ.షరీఫ్, కోశాధికారి ఇ.వి.వి.ఎస్.ఆర్.ప్రసాద్, కార్యదర్శులు ఇ.శ్రీమణి, జె.వి. సుబ్బారావు, వి.వెంకటరమణ, ఎం.మహాలక్ష్మి, డి.వి.వి. సత్య నారాయణ, ఎస్.వి.వి.తాతారావు, ఎన్.రవిబాబు, కె.రమేష్ బాబు, ఎం.రవి, డి.మనోజ్‌కుమార్, సిహెచ్ఎస్ఎస్ మనోహర్ కుమార్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు.

పశ్చిమగోదావరి




# జీఓ 117ను రద్దుచేసి అన్ని సౌకర్యాలతో పాఠశాలలను పునరుద్ధరించాలి

యుటిఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ 47వ జిల్లా కౌన్సిల్ సమావేశ ము జనవరి 22వ తేదీ పాలకొల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో, అమరజీవి కామ్రేడ్ నాగటి నారాయణ సభా ప్రాంగణం, అమరజీవి కామ్రేడ్ ఎస్ ఆర్ పోలిశెట్టి సభ వేదిక వద్ద ఘనంగా జరిగింది.

జాతీయ పతాకాన్ని ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు గారు, ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎస్ జయప్రభ, యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ వ్యవస్థాపక సభ్యులు కామ్రేడ్ వలవల శ్రీరామ మూర్తి ఆవిష్కరించారు.

సీనియర్ కార్యకర్త తాళాబత్తులవెంకటేశ్వరరావు తదితరులు ఉద్యమ గీతాన్ని ఆలపించారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి, జిల్లా శాఖ ఇన్చార్జ్ బి గోపి మూర్తి జిల్లా కౌన్సిల్ సమావేశాలను ప్రారంభించారు. గోపి మూర్తి తన ప్రారంభ ఉపన్యాసంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎలా నిర్వీర్యం చేస్తుందో తెలియజేస్తూ వాటి కాపాడుకోవడం కోసం మనం అందరం కలిసికట్టుగా ఉద్యమిం చాలని అన్నారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి నూతన విద్యా విధానం పర్యవసానాలు అనే అంశంపై మాట్లాడారు. సాబ్జి మాట్లాడుతూ నూతన విద్యా విధానం విద్యను సామాన్యులకు దూరం చేసేదిగా ఉందని కేంద్రంతో పోటీపడి రాష్ట్రం ప్రాథమిక సెకండియర్ విద్యలను ఆరు ముక్కలుగా చేసిందని ఇది తిరోగమన విధానం అని అన్నారు. 117 జీవోను రద్దు చేసి అన్ని సౌకర్యాలు తో పాఠశాలలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఐ.వి. మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలను చర్చించాలని, ప్రాథమిక విద్యను కాపాడుకోవడానికి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, విద్యారంగ సమస్యలన్నీ శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా గళం విప్పుతామని అన్నారు.

ప్రారంభ సభకు జిల్లా సహాధ్యక్షులు కే రాజశేఖర్ స్వాగతం పలుకగా, మరో జిల్లా కార్యదర్శి జి లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

అనంతరం జరిగిన ప్రతినిధుల సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు అధ్యక్షత వహించారు. ప్రతినిధుల సభను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె ఎస్ ఎస్ ప్రసాద్ ప్రారంభించారు. జిల్లా నిర్మాణం బాగుండాలంటే మండల శాఖల నుండి పునాది శాఖల నిర్మాణం జరగాలని దీని కోసం ప్రతి హై స్కూల్ యూపీ స్కూల్ శాఖలు సమావేశాలు తరచూ జరగాలని అన్నారు రాబోయే కాలంలో సిపిఎస్ రద్దు కోసం పెద్ద ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్పి మనోహర్ కుమార్, పరిశీలకులుగా, సహాయకులుగా రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి వ్యవహరించారు.

కార్యకలాపాల, నిర్మాణ నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం ప్రవేశపెట్టారు. నిర్మాణ, కార్యకలాపాల, ఆర్థిక, సబ్ కమిటీల నివేదికలపై ప్రతినిధులు చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు ఎం.మార్కండేయులు, అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు, సహాధ్యక్షులు కె.రాజశేఖర్, మహిళా సహాధ్యక్షులు శ్రీదేవి, ప్రధానకార్యదర్శి ఏ.కె.వి.రామ భద్రం, కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య

కార్యదర్శులు ఎస్ రత్నరాజు, టి.జే జయ కుమార్, జి లక్ష్మీ నారాయణ, పి క్రాంతి కుమార్, కె.ఎస్.సి.హెచ్.సాయి రామ్, కె శ్రీ రామకృష్ణ ప్రసాద్, జి రామకృష్ణంరాజు, డి ఏసుబాబు, ఎం శ్రీని బాబు, బిజెవిడి రాజ్యలక్ష్మి, పి కృష్ణకుమారి, సిహెచ్ కుమార్ బాబ్జి, కే శివప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్స్ పి.ఎస్. విజయరామరాజు, ఏకేవీ రామభద్రం, కె శ్రీదేవి, జి.వి.వి. రామానుజరావు, జి.వీరన్న, సిహెచ్. కృష్ణ మోహన్, కేత వేంకటేశ్వర రావు, డి.పద్మావతి.




ఎన్.టి.ఆర్

# ఎన్‌టిఆర్ జిల్లా ప్రథమిక కౌన్సిల్ సమావేశం

ఎన్టీఆర్ జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశం నందిగామలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జనవరి 22న జరిగింది.

ఈ కౌన్సిల్ సమావేశంలో జాతీయ పతాకాన్ని శారద పీఈటి జడ్పిహెచ్ఎస్ ఐతవరం, ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ పతాకాన్ని, సీనియర్ నాయకులు కె. సంజీవరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నాకటి నారాయణ మరియు నివాళులర్పించడం జరిగింది.

తదుపరి ప్రారంభ సమావేశం జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగి.ది అతిధులుగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కె లక్ష్మణరావు, పూర్వ శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ఎం జగన్ మోహన్ రావు మరియు డివి కృష్ణ సిఐటియు నాయకులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ ఏ కృష్ణ సుందర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య, కె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ప్రతినిధుల సభ జరిగింది సంతాప తీర్మానాలు సీఎం శ్రీనివాస్ రావు, కార్యదర్శి నివేదిక ఏ సుందరయ్య, ఆర్థిక నివేదిక ఎం వెంకటేశ్వరరావు, మహిళా నివేదిక డి అపర్ణ, ఆడిట్ నివేదిక పి నాగేశ్వరరావు, తీర్మానాలు ఎం శ్రీనివాస్, ఎం కృష్ణయ్య ప్రవేశ పెట్టారు.

ఎమ్మెల్యే ఎం జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పాఠశాలల విలీన సమస్యలు పరిష్కారం అవుతాయని వాటికోసం కృషి చేస్తానని తెలిపారు.

సిఐటియు నాయకులు డివి కృష్ణ మాట్లాడుతూ పి ఆర్ సి ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయం అని అన్నారు.

అనంతరం ప్రతినిధుల సభ జరిగింది ప్రతినిధుల సభకు నివేదిక తీర్మానాల ఆమోదం అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా ఏ ఎన్ కుసుమకుమారి వ్యవహరించారు పరిశీలకులుగా వివరించారు.

14 మంది ఆఫీస్ బేరర్స్, ఆడిట్ కమిటీ ఐదుగురు, రాష్ట్ర కౌన్సిలర్ ఐదుగురు, కార్యవర్గ సభ్యులు 60 మందితో ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది.

ప్రారంభ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉత్తమ పౌరులను తయారు చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని ఉపాధ్యాయులు జాబ్‌చాట్ ప్రకారం పని చేస్తూనే ఈ ప్రైవేటీకరణ విధానాలను ప్రతిఘటించాలని కోరారు. సిపిఎస్ రద్దు అయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ కేస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం విద్యారంగంలో వినాసిక విధానమన్నారు. ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ : గౌరవ అధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, అధ్యక్షుడు కుక్కడపు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య, కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, డి.అపర్ణ.

**కార్యదర్శులు:** పులి శ్రీనివాస రావు, కె.గంగరాజు, బి.సి.హెచ్.సూర్య నారాయణ, డీ.హరి ప్రసాద్, బి.రెడ్ స్టార్, యం. రత్నకమల్ బాబు, ఎం.శ్రీనివాస రావు, పి.భవాని.

**రాష్ట్ర కౌన్సిలర్స్:** ఏ.సుందరయ్య, కే.శ్రీనివాస రావు, పి.లీల, పాలకొల్లు శ్రీనివాస రావు, పి ఎల్.హరనాథ్ రెడ్డి మొదలగువారు ఎన్నికయ్యారు..




# ఉద్యమ పోరాటాలలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలి

యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ 47 వ నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం జనవరి 12న కామ్రేడ్ నాగటి నారాయణ వేదిక, విజయ పాల శీతలీకరణ కేంద్రం ఫంక్షన్ హాల్, గుడ్లవల్లేరు నందు జిల్లా శాఖ అధ్యక్షులు బి. కనకారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మాజీ శాసనమండలి సభ్యులు బొడ్డు. నాగేశ్వరరావు, సీనియర్ కార్యకర్త పి. నాగభూషణం ఎస్.టి.ఎఫ్.ఐ పతాకా విష్కరణ, సీనియర్ కార్యకర్త కె.వి. సుబ్బారావు యు.టి.ఎఫ్ పతాకావిష్కరణ గావించినారు.

ప్రారంభోత్సవ సభకు పూర్వ జిల్లా కార్యదర్శి కె.ఎల్. శ్రీనాథ్ స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు ప్రారంభోపాన్యాసం చేస్తూ సంఘం గురించి, సంఘం ఆవశ్యకత గురించి, యుటిఎఫ్ గా పోరాడి సాదించుకున్న హక్కులు గురించి విద్యారంగ పరిరక్షణ కోసం పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ లు, ప్రజాసంఘాలు, యుటిఎఫ్ చేస్తున్న కృషిని వివరించినారు. పాఠశాలల విలీనం, ఒకే మాధ్యమంలో బోధన, ఉపాధ్యాయుల తరలింపు వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య ఏ విధంగా అందించగలరని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా విద్యారంగంలో జరుగుతున్నా మార్పులను విశితంగా పరిశీలించి విద్యారంగ పరిరక్షణ కోసం జరిగే ఉద్యమ పోరాటలలో ఉపాధ్యాయులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యమ చరిత్ర గురించి, మొదటి తరం నాయకత్వం చేసిన త్యాగాలు, అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ట్రిపుల్ బెనిఫిట్ స్కీమ్, రీగ్రూపింగ్ స్కేల్స్, బదిలీలలో కౌన్సిలింగ్ విధానం సాధించుకున్న విజయాల గురించి వివరించి, క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పనిచేసి ఉద్యమాలు, పోరాటలలో పాల్గొని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఐక్య ఉపాధ్యాయ ప్రథమ ప్రధాన సంపాదకులు మైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించుట జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాసరావు వందన సమర్పణతో ప్రారంభసభ ముగించడం జరిగింది.

అనంతరం బి. కనకారావు అధ్యక్షతన నిర్వహించిన ప్రతినిధుల సభలో ప్రధానకార్యదర్శి జె. లెనిన్ బాబు కార్యదర్శి నివేదికను, కోశాధికారి ఎం. వరప్రసాద్ ఆర్థిక నివేదికను, జె. ఝాన్సీ మహిళా కమిటీ నివేదికను, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎల్. నరేంద్ర ఆడిట్ కమిటీ నివేదికను సమర్పించుట జరిగింది. గౌరవాధ్యక్షులు ఎన్. ప్రభాకరరావు గారు విద్యా విషయక తీర్మానాలను, సహధ్యక్షులు ఎం.డి. షౌకత్ హుస్సేన్ ఆర్థిక సంబంధ తీర్మానాలను, జిల్లా కార్యదర్శి బి.జి. గోపాలకృష్ణ వృత్తి సంబంధ తీర్మానాలను, జిల్లా కార్యదర్శి టి. గంగరాజు గారు మున్సిపల్ తీర్మానాలను ప్రతిపాదించినారు. చర్చ అనంతరం నివేదికలను, తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.

రాష్ట్ర కార్యదర్శి ఎ. కృష్ణసుందరరావు ఎన్నికల అధికారిగా, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.ఎ. ఉమా మహేశ్వరరావు, పరిశీలకులుగా వ్యవహరించి యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ నూతన కమిటీల ఎన్నిక నిర్వహించుట జరిగింది. పాత కమిటీ ప్రవేశ పెట్టిన నూతన కమిటీల ప్రతిపాధనలను సభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. జిల్లా కార్యదర్శి శ్రీ పి. ప్రసాదరావు గారి వందన సమర్పణ కౌన్సిల్ సమావేశం ముగించడం జరిగింది.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు ఎన్.ప్రభాకరరావు, అధ్యక్షులు బి.కనకారావు, సహాధ్యక్షులు ఎం.డి.షౌకత్ హుస్సేన్, జె.ఝాన్సీ, ప్రధానకార్యదర్శి జె.లెనిన్‌బాబు, కోశాధికారి ఎం. వరప్రసాద్.

**కార్యదర్శులు :** బి.జి.గోపాలకృష్ణ, ఎ.వి.వరలక్ష్మి, ఎన్. వెంకటేశ్వరరావు, టి.నాగేశ్వరరావు, పి.రవిబాబు, ఎం.రవీంద్ర ప్రసాద్, టి.గంగరాజు ఎల్.సుభాషిణి, అబ్దుల్ హబీబ్, టి. సీతారామయ్య, ఆడిట్ కన్వీనర్ ఎల్.నరేంద్ర.

**రాష్ట్ర కౌన్సిలర్స్ :** జె.లెనిన్‌బాబు, బి.కనకారావు, పి.ప్రసాద రావు, కె.భగీరధి, బి.వీరాస్వామి, ఆర్.రామారావు.

ఉద్యమ వార్తలు

# జిల్లా కేంద్రాలలో సంకల్ప దీక్షలు

సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 3న గన్నవరం ధర్మస్థలిలో చేపట్టిన సంకల్ప దీక్షను ప్రభుత్వం భగ్నం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఫిబ్రవరి 5న సంకల్ప దీక్షలు జరిగాయి.

### శ్రీకాకుళం

ఫిబ్రవరి 3న ధర్మస్థలిలో చేపట్టిన సంకల్ప దీక్షను పోలీసులు భగం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా ఫిబ్రవరి 5న స్థానిక ఎన్‌జిఒ హోం వద్ద జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంకల్ప దీక్షను చేపట్టారు. ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, చౌదరి రవీంద్ర దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.అప్పారావు, ఎస్.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా జిపిఎస్‌ను అంగీకరించే ప్రశ్నేలేదన్నారు.

ఈ దీక్షకు ఎస్ఎస్‌టిఎ నాయకులు కె.రంగనాయకులు, ఆప్టా నాయకులు బి.గోవిందరాజులు, డిటిఎఫ్ నాయకులు కె.అప్పారావు, పోస్టల్ యూనియన్ నాయకులు కె.చంద్రశేఖరరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి జి.సురేష్, రాష్ట్ర కౌన్సిలర్లు జి.గిరిధర్, కె.వైకుంఠ రావు, సిపిఎస్ కమిటీ కన్వీనర్ జి.నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విజయనగరం కలెక్టరేట్ వద్ద సిపిఎస్‌ను రద్దుచేయాలని యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని సిపిఎస్ సబ్‌కమిటీ జిల్లా కన్వీనర్ సిహెచ్ తిరుపతి నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. దీక్షనుద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్‌చంద్ర పట్నాయక్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు మాట్లాడారు.

ఈ సంకల్ప దీక్షలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె శ్రీనివాస రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కె.అప్పారావు, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, కేశవ, సూర్యారావు, జి.రాజారావు, ఎ.శంకరరావు, వి.రాధాభవాని, జిల్లా నాయకులు జి.నిర్మల, శశికళ, పి.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### పార్వతీపురం

సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ విధానాన్ని తీసుకురావడానికి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి తీర్మానం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన రావు డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫిబ్రవరి 5న స్థానిక చర్చి జంక్షన్ వద్ద సంకల్ప దీక్షలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ దీక్షలను జెఎసి చైర్మన్ జి.కిషోర్ ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.రమేష్, సిపిఎస్ విభాగం కన్వీనర్ ఎం.శంకర్రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.విజయ కుమార్, బి.జ్యోతి, జిల్లా కార్యదర్శులు ఎన్.శ్రీను, ఎం.పైడిరాజు, గోవిందమ్మ, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం

సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా॥ కోరెడ్ల రమా ప్రభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఫిబ్రవరి 5న స్థానిక జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ "సంకల్ప దీక్ష"ను చేపట్టడం జరిగింది. ఈ దీక్షా శిబిరాన్ని ప్రారంభిస్తూ ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన హామీనే అమలు చేయమని కోరుతున్న ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం ఈ ప్రభుత్వానికి తగదన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాగమణి మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్‌లకు ఒప్పుకోమని పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) మాత్రమే తమకు ఆమోదయోగ్యమని దానిని సాధించేవరకు విశ్రమించబో మన్నారు.

ఈ దీక్ష శిబిరంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, తాడాన అప్పారావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సైడిరాజు, జిల్లా కోశాధికారి టి.ఆర్.అంబేద్కర్, జిల్లా కార్యదర్శి చుక్కా సత్యం, సిపిఎస్ కమిటీ కన్వీనర్ ఉప్పాడ రాము, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రామకృష్ణ, మహిళా నాయకురాలు ఎ.విజయ కుమారి, మండల నాయకులు బాలరాజు, సంతోష్, రమేష్ కుమార్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని పాడేరు గిరిజన సంఘం భవన ప్రాంగణంలో ఫిబ్రవరి 5న యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంకల్ప దీక్ష నిర్వహించారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో యుటిఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ నాగేశ్వరరావు అధ్యక్షతన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్, అల్లూరి జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఎల్.నారాయణరావు ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో యుటిఎఫ్ అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు టీ.చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు సిహెచ్.నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి రఘునాద్, అనంతగిరి మండల అధ్యక్షుడు దేముడు పాల్గొన్నారు.

**చింతూరు:** డివిజన్ కేంద్రంమైన చింతూరులో ఫిబ్రవరి 5న నిరసన దీక్ష చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షురాలు ఎం.కవిత అధ్యక్షత వహించిన దీక్ష శిబిరాన్ని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.నాగేశ్వర రావు ప్రారంభించి మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తండా కృష్ణయ్య, వెంకటనారాయణ, విలీన మండలాల యుటిఎఫ్ నాయకులు ఎస్.జగదీష్, ఎస్ రామకృష్ణ, ఎ.నాగేశ్వరరావు, పి.కన్నారావు, సీతా, అబ్బులు దొర, ఏం.సుజాత, బి.ముత్తయ్య, కేట.శ్రీనివాస్ దొర, కె.మోహన్‌రావు, కె.భాస్కర్, అప్పారావు, ఎస్ బాబురావు, తులసి, రత్నకుమారి, ఎన్.ప్రసాద్ టి రాము, ప్రసాద్ శ్రీనివాస్, సుబ్బమ్మ పాల్గొన్నారు.

**కాకినాడ**

కాకినాడ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ కృష్ణా జిల్లా గన్నవరంలో తలపెట్టిన సంకల్ప సభను భగం చేసినందుకు నిరసనగా కాకినాడ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ఫిబ్రవరి 5న సంకల్ప దీక్ష చేపట్టారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు దీక్షను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు కెవివి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో ఇప్పటికే 5 రాష్ట్రాలు సిపియస్ రద్దు చేసి పాత పెన్షన్ ఏ విధంగా అమలు చేశాయో అదేవిధంగా ఒపిఎస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కోశాధికారి పివిఎన్.గణేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా కార్యదర్శులు ఎంవి.సాయిరాం, ఎస్.వీరబాబు, సిహెచ్. సూరిబాబు, కె.పెద్దిరాజు, జి.నాగరాజు, వి.మహేష్, వి.చంద్రశేఖర్, టి.సీతారామయ్య, కనక దుర్గాదేవి, ఎన్.గోవిందరాజులు, గిరిధర్ గోపాలరావు, టి.సత్తిబాబు, 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోనసీమ**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫిబ్రవరి 5న జిల్లా యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ సంకల్ప దీక్షా శిబిరంలో సుమారు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొనిరాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్ఎల్‌సి ఐవి వచ్చే ఏడాది ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం సిపిఎస్ రద్దు మాట నిలబెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించు కుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు, యుటిఎఫ్ నాయకులు డివి. రాఘవులు, ఎస్.జ్యోతి బసు, సురేంద్ర కుమార్, కేశవరావు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, కాశీ విశ్వేశ్వరరావు, బాలాజీ, బి.శ్రీనివాసరావు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

ధవళేశ్వరంలోని కలెక్టరేట్ వద్ద అక్రమ నిర్బంధాలు, అరెస్టులను నిరసిస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయకర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.షరీఫ్, ఎల్ఐసి సంఘ నాయకులు సతీష్, సిఐటియు ఉపాధ్యక్షులు అరుణ్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు శంకరుడు, సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, కన్వీనర్ రమేష్ బాబు, కార్యదర్శులు జిడివి.సత్య నారాయణ, ఎన్.రవి బాబు, రాంబాబు, మహా లక్ష్మి, ఎం.శ్రీనివాస్, ప్రకాష్‌రావు పాల్గొన్నారు. సిఐటియు నాయకులు పవన్, ఎల్ఐసి సంఘ నాయకులు గుబ్బల రాంబాబు, కెవిపిఎస్ నాయకులు జె.రాంబాబు మద్దతు తెలిపారు.

**పశ్చిమగోదావరి**

గన్నవరం ధర్మస్థలిలో సంకల్ప దీక్ష భగ్నాన్ని నిరసిస్తూ స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద సిపిఎస్ రద్దు కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 5న సంకల్ప దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. దీక్షకు మద్దతు తెలిపిన ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసే వరకూ నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. సిపిఎస్ రద్దు కోసం శాసనమండలిలో పోరాడతామన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఇచ్చిన హామీని వైసిపి ప్రభుత్వం అమలు చేయలేదని, హామీ ఇవ్వని రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌కు వెళ్తున్నాయని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, దీక్షలో మహిళా నేత కె.శ్రీదేవి, సిపిఎస్ యుఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా నేతలు సిహెచ్.పట్టాభిరామయ్య, కె.శ్రీరామకృష్ణప్రసాద్, ఎస్.రత్నంరాజు, జి.రామకృష్ణంరాజు, క్రాంతికుమార్, బి.శివప్రసాద్, సిహెచ్.కుమార్‌బాబ్జి, బి.ఏసుబాబు, ఎం.శ్రీనివాస్‌బాబు, జివి.రామానుజరావు, సిహెచ్.కృష్ణమోహన్ పాల్గొన్నారు. సంకల్ప దీక్షకు సిఐటియు తరఫున సంపూర్ణ మద్దతు తెలిపారు.

**ఎన్.టి.ఆర్.**

పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ ఫిబ్రవరి 3న గన్నవరంలో పెట్టిన దీక్షను భగ్నం చేసినందుకు నిరసనగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న సంకల్ప దీక్ష జరిగింది. ఈ దీక్షకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ దీక్ష శిబిరాన్ని రాష్ట్ర కార్యదర్శి ఏ కృష్ణ సుందరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాతపెన్షన్ తప్ప మరేదీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు లాభం లేదని స్పష్టంచేశారు. 33% ఎలా పాత పెన్షన్‌కి సమానమో చెప్పాలని డిమాండ్ చేశారు. జిపిఎస్‌లో మినహాయింపు చేసే 20% సొమ్ము కార్పొరేట్ లు నిర్వహించే ప్రవేట్ సంస్థలలో పెట్టుబడి పెట్టడం ఎలా ప్రభుత్వం కి,ఉద్యోగులకు లాభాలు వస్తాయో ప్రభుత్వం చెప్పాలని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య, జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధక్ష, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస రావు, ఏ.సుందరయ్య, జిల్లా కార్యదర్శులు యం.శ్రీనివాసరావు, ఎం. రత్న కమల బాబు, డి.హరి ప్రసాద్, రెడ్ స్టార్, కే.గంగ రాజు, పి.భవాని రాష్ట్ర కౌన్సిలర్ పాలకొల్లు శ్రీనివాస్ రావు, ఏ.గోపాలకృష్ణ, సిటీ ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, లలిత శ్రీ, భరత్, దేవ్, నాగేశ్వర రావు తదితరులు వున్నారు.

**కృష్ణా**

గన్నవరం ధర్మస్థలిలో సంకల్ప దీక్షను ప్రభుత్వం పోలీసులతో భగ్నం చేసినందుకు నిరసనగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్‌చేస్తూ యుటిఎఫ్ కష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సంకల్ప దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కనకారావు, జె.లెనిన్‌బాబులు మాట్లాడారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.ఎ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ కష్ణాజిల్లా సహాధ్యక్షులు ఎండి షౌకత్ హుస్సేన్ సహాధ్యక్షురాలు జె.ఝాన్సీ, జిల్లా కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వరరావు, అబ్దుల్ హబీబ్, టి.గంగరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎల్.నరేంద్ర, సభ్యులు జె.ప్రసాదరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.రామారావు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుంటూరు - పల్నాడు**

సంకల్ప దీక్షను అడ్డుకోవటాన్ని నిరసిస్తూ గుంటూరులో కలెక్టరేట్ ఎదుట, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఫిబ్రవరి 5న నిరసన దీక్షలు చేపట్టింది. గుంటూరు దీక్ష శిబిరంలో రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎఎన్.కుసుమ కుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడారు. నరసరావుపేటలో దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఎన్.సుందరరావు మాట్లాడారు.

గుంటూరు దీక్షలో సిపిఎస్ కన్వీనర్ శివపార్వతి, షకీలా, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి గయాసుద్దౌలా, కార్యదర్శులు సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు, కె.రంగారావు, ఎం.గురుబ్రహ్మం పాల్గొన్నారు. నరసరావుపేట దీక్షలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జె.వాల్యానాయక్, కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాసరావు, కె.తిరుపతిస్వామి, డి కాంతారావు, ఎం.మోహన్‌రావు, కె.ఉషాసారీరాణి, వై.శ్రీనివాసరావు, ఎస్ఎమ్‌డి గఫార్, షేక్ జమాల్, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.శ్రీనివాసరావు, సిపిఎస్ కో–కన్వీనర్ టి.ఆనంద్ కుమార్, షేక్ ఫిరోజ్ బాషా, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రాము, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

**తిరుపతి**

తిరుపతి జిల్లా సంకల్ప దీక్షను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు ప్రారంభించి మాట్లాడుతూ తన పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి గారు తాను ప్రభుత్వానికి వచ్చిన వారం లోపు సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ రకంగా వారి హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

ఈ సంకల్ప దీక్షలో జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, గౌరవాధ్యక్షులు శేఖర్, సహాధ్యక్షులు సూర్యప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్లు నిర్మల, కుమారస్వామి, జిల్లా కార్యదర్శులు ప్రభాకర్, శ్రీనివాసులు, సిపిఎస్ కమిటీ కన్వీనర్ కొలత్తూరు భాస్కర్, నాయకులు ఓ.విజయకుమార్, బాబు, ఉద య్‌కుమార్, వెంకటకృష్ణ, లక్ష్మీ, ఎస్.కె. భాషాతో పాటు పెద్ద మొత్తంలో యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిత్తూరు**

చిత్తూరు యుటిఎఫ్ కార్యాలయం నందు సిపిఎస్ రద్దు చేయాలని సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టి రఘుపతి రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి రమణ, జిల్లా కార్యదర్శులు కత్తి శేఖర్, రెడ్డెప్ప నాయుడు, ఏ.కృష్ణ మూర్తి, ఎస్ పి బాషా, ఎం వి రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నమయ్య**

ఫిబ్రవరి 3న ధర్మస్థలి వేదిక వద్ద సంకల్ప దీక్షను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా ఫిబ్రవరి 5న రాయచోటి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ మాట్లాడారు. ఫ్యాప్టో అన్నమయ్య జిల్లా సెక్రటరీ జనరల్ రవి శంకర్ యుటిఎఫ్ నాయకులకు పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎస్ కన్వీనర్ రమణమూర్తి జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పురం వెంకట రమణ, వివిధ మండలాల నాయకులు నాగేంద్ర, కిఫాయత్, రెడ్డి ముని సుధాకర్, శ్యామ్ సుందర్, ఇర్ఫాన్, రెడ్డి బసయ్య, మునిరత్నం నాయుడు, బావా జాన్, రమణ, శంకరయ్య, రఫీక్ ఖాన్, సుబహాన్, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప**

సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న విజయవాడ సమీపంలోని గన్నవరం ధర్మస్థలిలో చేపట్టిన సంకల్ప దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా ఫిబ్రవరి 5న కడప కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ కడప జిల్లా

శాఖ ఆధ్వర్యంలో సంకల్ప దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ జిపిఎస్ పేరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి వంచించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడారు. దీక్షలకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ట్రెజరర్ మధుసూదనరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, కరీముల్లా, సి.విరమణ, సుబ్బారెడ్డి, సూర్య కుమార్, బాబు, చెన్నయ్య, యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నర్సింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.సుజాత రాణి,, సిపిఎస్ కో కన్వీనర్ అయ్యవారురెడ్డి, నాయకులు యస్.చెన్నయ్య, జి.వెంకటసుబ్బయ్య, లింగారెడ్డి, గంగన్న, సునీల్, జావిద్, నరసింహారెడ్డి, ప్రకాష్, ఓబుల్ రెడ్డి, బాబు, శివశంకర్, జానకిరామ్, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### నంద్యాల

యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.వి. ప్రసా ద్, జె. సుధాకర్ ల ఆధ్వర్యంలో సి.పి.ఎస్. రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5న స్థానిక తహశీల్దార్ కార్యాల యం ఎదుట 50 మం ది కార్య కర్తలు, నాయకులు తో సంకల్ప దీక్ష శిబిరం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య ప్రకాష్, ఫకృద్దీన్, నాగస్వామి నాయక్, వెంకటేశ్వర రెడ్డి,గోపాల్, షమీ మ్ భాను, నాగ లక్ష్మి, సంధ్యా రాణి,జాన్సన్ , వెంకటయ్య, నభి రసూల్, రామ కృష్ణ రెడ్డి, రాం నాయక్, మధు, శివ శంకర్, ఫిదా హుస్సేన్, ఈశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు

యుటియఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని కర్నూలు ధర్నాచౌక్ వద్ద జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి వంతవరకు రద్దు చేయకపోగా జిపిఎస్ అనే కొత్త పెన్షన్ విధానాన్ని తెచ్చారన్నారు. దీన్ని యుటియఫ్ వ్యతిరేకిస్తుందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, ప్రధానకార్యదర్శి ఎస్.ఎం.జయరాజు, సిఐటియు నాయులు ఆంజిబాబు, రామాంజనేయులు, కెవిపి ఎస్ పక్షాన ఆనంద్ బాబు, బిసి సంఘ నాయకులు శేషఫణి యాదవ్, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మారెప్ప, జిల్లా కార్యదర్శులు నవీన్, గాది లింగప్ప, నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్లు యెహోషువ, కాసిం, మల్లారి నాగరాజు, ఎస్.మద్దులేటి, ప్రసాద్, రాము, అన్ని మండల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనంతపురం

సిపిఎస్ రద్దు కోరుతూ ఫిబ్రవరి 5వ తేదీ అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన సంకల్ప దీక్షకు సంఘీభావం తెలియ జేయడానికి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం అధినేత జగన్మోహన్ రెడ్డి గారు కూడా సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ సంకల్ప దీక్షలో యూపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, గౌరవాధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, సహా అధ్యక్షులు రామప్ప చౌదరి, జిల్లా కార్యదర్శి అర్జున్, జిల్లా ఆడి కమిటీ కన్వీనర్ అబ్దుల్ వహాబ్, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, పూర్వ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు జిలాన్, మండల నాయకులు జయరాములు, రఘు నాగరాజు, బండయ్య, గంగాధర్ నాయుడు, మోహన్, అనిల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి

ఒపిఎస్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యోగ, ఉపాధ్యా యులుకలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని యూటిఎఫ్, ఎపి ఎన్‌జిఒ సంఘం నాయకులు హెచ్చరించారు. సిపిఎస్‌ను (కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో సంకల్ప దీక్షను ఫిబ్రవరి 5న చేపట్టారు. ఈ దీక్షను ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మారుతీ శ్రీనివాస్, నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రశాంతంగా సంకల్ప దీక్షలు చేపడుతుంటే ఎక్కడి కక్కడ అరెస్టులు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ దీక్షకు ఎపి ఎన్‌జిఒ, ఎపి జెఎసి నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, కార్యదర్శి నాగేంద్ర, నాయకులు భూతన్న, సిహెచ్ బాబు, సీతాలక్ష్మి, సుధాకర్, మారుతి, రామకృష్ణ, చెన్నకేశవులు, మహంతి, శ్రీనివాసులు, నగేష్‌తో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

ఉద్యమ వార్తలు

# సిపిఎస్ రద్దుకై రాష్ట్రవ్యాప్తంగా నిరసన యాత్రలు

తాను అధికారంలోకి వస్తే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అందుకు విరుద్ధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్థానే "గ్యారంటీడ్ పెన్షన్ విధానం" తీసుకురానున్నారు. గ్యారంటీడ్ పెన్షన్ విధానం కూడా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి మరోరూపమే తప్ప ఉద్యోగులకు ప్రయోజనం కాదు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ విధానం అమలుకు అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 కి.మీ., 3 కి.మీ., 5 కి.మీ., 10 కి.మీ. పాదయాత్రలు చేపట్టాలని సిపిఎస్ రద్దు – ఓపిఎస్ పునరుద్దరణ డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాల్లో నిరసన యాత్రలు, సంతకాల సేకరణ జరుగుతున్నాయి.

**తూర్పుగోదావరి**

### సిపిఎస్ రద్దు కోసం పాదయాత్ర

**కడియం :** సిపిఎస్ రద్దు చేసే వరకూ ఉద్యోగుల ఆందోళన కొనసాగుతూనే ఉంటుందని, సిపిఎస్ కమిటీ జిల్లా అధ్యక్షులు కె.రమేష్, యుటిఎఫ్ జిల్లా మహిళా అసోసియేట్ కె.విజయగౌరీ, జిల్లా కోశాధికారి ఇవిఎస్ఆర్.ప్రసాద్ పేర్కొన్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బివివి.ఆనంద్ కుమార్, ఆకుల వీర్రాజు ఆధ్వర్యంలో 2కె వాక్‌ను నిర్వహించారు. కడియం ఉప సర్పంచ్ వెలుగుబంటి రఘురామ్ మద్దతు తెలిపారు. యుటిఎఫ్, సిపిఎస్ ఉద్యోగుల సంఘ నేత ఎస్.అనిత, రాష్ట్ర నాయకురాలు రాజేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ ప్రతినిధులు శాస్త్రి, దొరబాబు, చోడిశెట్టి బాలాజీ, రాఘవ, బంగారు నాయుడు, అల్లాడ బాలాజీ, గొల్లపల్లి సత్యనారాయణ, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు. సిఐటి నాయకులు తులసి, పవన్ తదితరులు, మద్దతు పలికారు.

**అన్నమయ్య**

### గ్యారంటీ లేని జిపిఎస్ వద్దు

సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువస్తానని మాట చెప్పి నేడు మడమ తిప్పడం అన్యాయమని అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి హరి ప్రసాద్, ఎస్ జాబీర్ తెలిపారు. సిపియస్ రద్దు చేయాలంటూ అన్నమయ్య జిల్లా రాజంపేట మండల వనరుల కేంద్రం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం వరకు 2కె వాక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా కన్వీనర్ రమణమూర్తి, జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంగల్ రాజు, రాజంపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య, నాగేంద్ర, సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వర్ గౌడ్ గారు, పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రావు,పుల్లంపేట మండల అధ్యక్షుడు సాంబ శివ రావు, నందలూరు మండల కోశాధికారి సుధాకర్, మరియు చిట్వేలు, ఓబులార్ పల్లి మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

**కడప**

### సిపిఎస్ రద్దుపై ముఖ్యమంత్రి మాట తప్పవద్దు

ముఖ్యమంత్రి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సిపిఎస్ రద్దు ఊసెత్తకపోవడం శోచనీయమని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పేర్కొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె వాక్‌కు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మద్దతును తెలిపి వారి అడుగులో అడుగు వేసి సిపిఎస్ రద్దయ్యే వరకు ఉద్యోగ ఉపాధ్యాయుల వెంట ఉండి పోరాటం చేస్తామని తెలిపారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, పిఇటిస్ అండ్ ఎస్ఎ పిఇ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కిరణ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.

కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్య మేరీ రాష్ట్ర కౌన్సిలర్ సుజాత రాణి ట్రెజరర్ నరసింహారావు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ పిఈటి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాజిద్ రమేష్ యాదవ్ యుటిఎఫ్ నాయకులు కిరణ్ కుమార్ బాబు కరీముల్లా శ్యాంసుందర్ దత్తు అస్లాం మధు నరసింహారెడ్డి శివశంకర్ వెంకటసుబ్బయ్య దుగ్గిరెడ్డి కేదార్నాథ్ రమణారెడ్డి చెన్నకేశవ గోపీనాథ్ అగ్గి రప్ప యాదవ్ ప్రకాష్ శివకుమార్ రాజు శశిధర్ సుబ్బారెడ్డి రఫీక్ మహేంద్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**ఉరవకొండ :** సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప డిమాండు చేశారు. జనవరి 8న యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఎస్‌కె ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణం నుంచి పాదయాత్ర చేపట్టి 2 కే వాక్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా సహాయ అధ్యక్షులు రామప్ప చౌదరి, కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉరవకొండ జోన్ నాయకులు రఘు, రాజశేఖర్, శ్రీధర్, బందయ్య, శేఖర్, శ్రీనివాసగుప్త, జయ రాములు, ఇస్లాం బాషా, మధుబాబు, ఎర్రిస్వామి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు

## శ్రీకాకుళం

**రణస్థలం:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యాన మండల కేంద్రంలో స్త్రీనిధి భవనంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాడు స్త్రీ విద్యను ప్రోత్సహించడానికి ఆమె సొంతంగా ఎన్నో పాఠశాలలు స్థాపించి బాలికల విద్యకు ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి టొంపల సీతారాం, ఎంపిడిఓ ధనుంజయ రావు, ఎంఇఓ త్రినాథరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు ధనలక్ష్మి, కౌన్సిల్ రాష్ట్ర సభ్యులు గిరిధర్, ఎస్.నారాయణరావు పాల్గొన్నారు.

పోలాకి : మహిళల విద్య కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప విద్యావేత్త సావిత్రి బాయి పూలే అని ఆమె జీవితం మనకు మార్గదర్శనమని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామ్మూర్తి అన్నారు. నరసన్నపేట మండలం నడగాం ప్రాథమికోన్నత పాఠశాలలో మండల స్థాయి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సమావేశం నిర్వహించారు. అనంతరం దమయంతి, జి.రాజేశ్వరి, ఎం.మాధురి, పి.రమాదేవి, ఎం.కాత్యాయని, కె.కామేశ్వరిలకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వెంకటరమణ, యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఎఆర్ఆర్ భూషణ్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.ఆది నారాయణ, పి.గోపాలకృష్ణ, ఎపిటిఎఫ్ అధ్యక్షుడు పీస నరసింహ మూర్తి పాల్గొన్నారు.

## విజయనగరం

**బొబ్బిలి :** స్థానిక ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు శారదారాణి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల ముగింపు సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కె.రమాప్రభ మాట్లాడుతూ విద్యారంగంలో అనేక మార్పులకు దోహదపడిన సావిత్రిబాయి పూలే సమాజంలో మార్పు కోసం కృషి చేశారని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఎన్ఇపి అమలుతో ఆడపిల్లలు చదువుకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేసారు.

అనంతరం యుటిఎఫ్ విజయనగరం, మన్యం జిల్లా నాయకులు ప్రసన్నకుమార్, రాజామణి, జ్యోతి, ఐద్వా జిల్లా అధ్యక్షులు పుణ్యవతి మాట్లాడారు. అనంతరం బొబ్బిలి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఆ పాఠశాల ఉపాధ్యాయులు లావణ్య ఆధ్వర్యంలో ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కేశవరావు, నాయకులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**విజయనగరం టౌన్ :** జెడ్‌పి మినిస్టీరియల్ హాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాల ముగింపు సభను యుటిఎఫ్ జిల్లా మహిళా సబ్ కమిటీ కన్వీనర్ వి.రాధా భవాని అధ్యక్షతన నిర్వహించారు.

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రమేష్‌చంద్ర పట్నాయక్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు సత్య శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి అల్లు శంకర్రావు, రాష్ట్ర కౌన్సిలర్ డి.రాము, కె.శ్రీదేవి, జిల్లా మహిళా కమిటీ కోకన్వీనర్లు మాధవి లత, పద్మ, రూపావతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి

**గొలుగొండ :** యుటియఫ్ ఆధ్వర్యంలో గొలుగొండ కెజిబివిలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అంటూ నేడు భారత ప్రథమ పౌరురాలు దగ్గర నుండి అనేకమంది మహిళలు ఈ రోజు ఎంతో ముందంజలో అభివృద్ధి పథంలో నిలిచారన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యుటియఫ్ ఉపాధ్యక్షురాలు గాయత్రి, గొలుగొండ మండల సెక్రటరీ చిట్టయ్య, ఉపాధ్యక్షులు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

**కడియం :** యుటిఎఫ్ ఆధ్వర్యంలో జనవరి 7న వేమగిరి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాలు జరిగాయి. యుటిఎఫ్ మహిళా విభాగం బాధ్యులు ఎం.వనజ, ఎస్.అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఓ లజపతిరారు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇవివిఎస్ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డివి.ఆనంద్‌కుమార్, ఆకుల యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు, హెచ్ఎం పల్లి రాజు, యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు భీమయ్య, నాయకులు ఎస్.బాలాజీ, పి.సత్య నారాయణ, హనుమంతరావు, బి.అబ్బాయి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

**యలమంచిలి :** సావిత్రిబాయి పూలే జయంతి సభలు మండలంలోని అన్ని పాఠశాలలలో జరిగాయి మహిళా ఉపాధ్యాయుల అభినందనలు, విద్యార్థులతో పిఎంసి సభ్యులతో కార్యక్రమాలు జరిగాయి. 11 హై స్కూల్స్, 6 యు పి స్కూల్స్, దాదాపు 45 ఎలిమెంటరీ పాఠశాలలో జరిగాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి సరిపల్లి జయప్రభ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకెవి రామభద్రం, జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతి కుమార్, మండల శాఖ అధ్యక్షులు ఇ.డి.వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తి నాయుడు, మహిళా సహాధ్యక్షులు ఎస్

లక్ష్మి, కోశాధికారి గుత్తిందీవి శ్రీనివాసరావు, కార్యదర్శులు బి శైలజ, జి మాధవి, షేక్ కపిషా, పిండి రామచంద్రరావు, పి బుద్ధరాజు, వర్ధనపు సందీప్ కుమార్, కుసుమ శరత్ బాబు, చింత సత్య నారాయణ, మల్లుల శ్రీధర్, పితాని వెంకట సత్యనారాయణ, ఆర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు ఎస్. జయప్రభ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఈ ఎల్లారిలను అభినందించారు.

**కాళ్ళ:** ఉపాధ్యాయినులు అందరూ సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని ఎం.పి.డి.ఓ. జి.స్వాతి, ఎం.ఇ.ఒ. ఎం.ఇ.ఓ. అన్నారు. యుటియఫ్ కాళ్ళ మండల పక్షాన ఏర్పాటుచేసిన ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయినులను సన్మానించారు. యుటియఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, యుటియఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణంరాజు, మండల అధ్యక్షులు బి. ఆర్.ఎం.కె.స్వామి, గౌరవాధ్యక్షులు కె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్రావు, పి.ఎస్.రామకృష్ణ, ఏ.వి. సుబ్బరాజు, కె.అశోక్, బి. కిషోర్, రాంమూర్తి రాజు, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు

ప్రజల సమస్యల పరిష్కారంతో ఉపాధ్యాయుల సమస్యలు ముడిపడి ఉన్నాయని నమ్మి ఆచరణలో నిరూపించడానికి ప్రయత్నించిన ఎస్ఆర్ పోలిశెట్టి, సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం అని పోలిశెట్టి వర్ధంతిసభ, సావిత్రిబాయి పూలే జయంతి సభలో యు.టి.యఫ్.రాష్ట్ర అధ్యక్షులు యన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పోలిశెట్టి వర్ధంతిసభ ,సావిత్రిబాయి పూలే జయంతి సభ యు.టి.యఫ్.జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎమ్.వి. శ్యాంబాబు, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, బి.సుభాషిణి, కోశాధికారి ఎస్కే. ముస్తఫా అలీ, కార్యదర్శులు బి. అనురాధ, పివి సాగర్ బాబు, ఏ రాజు, ఎంవి అప్పారావు, జి.రాజేంద్రప్రసాద్, బివి రవీంద్ర, బి.బాలకృష్ణ, యస్.సుధారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి కనకదుర్గ, విబివిఎస్ సుబ్రహ్మణ్యం, పి శ్రీనివాస్, నున్న ఆంజనేయులు, ఆడిట్ కన్వీనర్ ఎం.వి.బేతాళరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విజయవాడ

యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏ. యన్. కుసుమ కుమారి, రాష్ట్ర కార్యదర్శి యస్ పి మనోహర్ కుమార్, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.సుందరయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు డి.అపర్ణ, ఎం.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ ఉండి నాగరాజు మరియు విజయవాడ నగర శాఖ నుండి గౌరవ అధ్యక్షులు డి.పూర్ణచంద్రరావు అధ్యక్షులు జి.విజయలక్ష్మి, ప్రధానకార్యదర్శి ఎ.అనంత కుమార్, కార్యదర్శులు యం.లింగారెడ్డి, సిహెచ్. వెంకటరమణ పాల్గొన్నారు.

## కడప

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రుతు ఆరోగ్య మేరీ అధ్యక్షతన కడప యుటిఎఫ్ భవన్ నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

రాష్ట్ర కౌన్సిలర్ సుజాత రాణి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకురాలు సరస్వతి యుటిఎఫ్ సీనియర్ నాయకురాలు ఉషా తులసి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మహిళ యుటిఎఫ్ నాయకులు ప్రత్యూష శ్రీదేవి విజయలక్ష్మి మాధవి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్ కుమార్ పాలెం మహేష్ బాబు ట్రెజరర్ నరసింహారావు నాయకులు కిరణ్ కుమార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల

**గోనెగండ్ల :** భారత దేశంలో మొదటి మహిళా సామాజిక ఉద్య మకారిణి సావిత్రిబాయి పూలే అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా నాయకురాలు నాగమణి, పద్మ, ఇందిర, శ్యామల, ఉమ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గౌరి, సావిత్రి, నిర్మల, నాగలక్ష్మి, రఫియా, సైదాబాను, లలిత, శాంతి పాల్గొన్నారు.

**నందవరం :** జడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, స్టాఫ్ సెక్రటరీ లచ్చప్ప, లక్ష్మీ, యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు వి.విజయలక్ష్మి, మేరీ, నసీమున్నీసా, రంగమ్మ, ప్రమీలమ్మ, విజయలక్ష్మి, ఉపాధ్యా యులు రామలింగం, శాంతమూర్తి, రాముడు, భోజరాజ, సూర్య నారాయణ శెట్టి, సత్యన్న, ప్రసాద్, రామిరెడ్డి, జయన్న, వెంకటేశ్, ప్రవీణ్, రామకృష్ణ, ఈరన్న, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## కర్నూలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ఎంతో ప్రమాదకరమైందని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానం – విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై బాలికల సంక్షేమ హాస్టల్లో సెమినార్ నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు అధ్యక్షత వహించిన సెమినార్‌లో కె.సురేష్ కుమార్, డాక్టర్ మాధవి, హాస్టల్ వార్డెన్ కరుణ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, ఐద్వా జిల్లా నాయకురాలు కె.ఎస్.పద్మ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమర్ బాబు, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# సదస్సులు - సమావేశాలు

### ఏలూరు

**బైజూస్ ఒప్పందాన్ని పునఃపరిశీలించాలి**

ఏలూరు జిల్లా ఆఫీస్ బ్యారర్స్ సమావేశం ఏలూరు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆర్ రవికుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం టెక్నాలజీ కాదని, టెక్నాలజీ బోధనకు సహాయ కారిగానే ఉంటుందని తెలిపారు. ఇంతవరకు విద్యా బోధనలో ప్రావీణ్యం లేని బైజ్యూస్ ట్యూషన్ సెంటర్స్ మాత్రమే నడిపే సంస్థకి రాష్ట్ర విద్యారంగంలో బోధన చేయించడానికి యుటిఎఫ్ తీవ్రంగా వ్యతి రేకిస్తుందని తెలిపారు.

యూటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రవికుమార్, పీవి నరసింహారావు, యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎమ్.వి. శ్యాంబాబు, సహా అధ్యక్షులు బి సుభాషిణి, కోశాధికారి ఎస్కే. ముస్తఫా అలీ, కార్యదర్శులు బి.అనురాధ, పివి సాగర్ బాబు, ఏ రాజు, ఎంవి అప్పారావు, జి.రాజేంద్రప్రసాద్, బివి రవీంద్ర, బి.బాలకృష్ణ, యస్.సుధారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి కనకదుర్గ, విబివిఎస్ సుబ్రహ్మణ్యం, పి శ్రీనివాస్, నున్న ఆంజనేయులు, ఆడిట్ కన్వీనర్ ఎం.వి.బేతాళరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**ఓపిఎస్‌తోనే సామాజిక భద్రత**

జనవరి 28న ఏలూరు యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి షేక్ ముస్తఫా అలీ అధ్యక్షతన జరిగిన ఏలూరు డివిజన్ సిపిఎస్ సదస్సులో ఎమ్మెల్సీ సాబ్జీ మాట్లాడారు. సిపిఎస్, జిపిఎస్ ఏదైనా ఉద్యోగ దోపిడీ అని ఒపిఎస్ అమలే సామాజిక బాధ్యతని చెప్పారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్ ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశాయని, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఢిల్లీ ప్రభుత్వాలు ఒపిఎస్ అమలు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.నర సింహారావు మాట్లాడారు.

ఈ సమావేశంలో జిల్లా శాఖ సహాధ్యక్షులు బి.సుభాషిణీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ, జిల్లా కార్యదర్శులు ఎన్.రాంబాబు, ఎస్.సుధారాణి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ కె.కమల్, సిపిఎస్ జిల్లా కె.కిరణ్, లక్ష్మణరావు, సిపిఎస్ సబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఎన్‌టిఆర్ విజయవాడ

**సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి**

జనవరి 28న నందిగామ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా ఆఫీస్ బ్యారర్స్ సమావేశం యు టి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె.శ్రీనివాసరావు, ఏ సుందరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ మాట్లాడుతూ మేనిఫెస్టో హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధానకార్యదర్శి సుందరయ్య, కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వర్ రావు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చా శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. కష్ణయ్య, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు పులి శ్రీనివాసరావు, కే గంగరాజు, బి సూర్యనారాయణ పి. భవాని,రత్న కమల్ బాబు, రెడ్ స్టార్ పాల్గొన్నారు.

### గుంటూరు

**పాత పెన్షన్ అమలు చేయాలి**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమ కుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జనవరి 22న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు.

రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను చెల్లించి ప్రస్తుతం ఇవ్వవలసిన మూడు డిఏలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షులు ఎ.ఎల్.శివపార్వతి, జిల్లా కోశాధికారి ఎం.డి. గయా సుద్దొలా, సిపిఎస్ కన్వీనర్ సిహెచ్.ఆదినారాయణ, ఎం.డి షకీలాబేగం, సాంబశివరావు, సాయికృష్ణ, జి.వెంకటేశ్వరరావు, ఎం. గోవిందయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.గురుబ్రహ్మం, ధనరాజ్ రావు, కె.రంగారావు, బి.ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు అడవి శ్రీను, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు

**ప్రజాతంత్ర హక్కుల్ని కాపాడుకుందాం**

యుటిఎఫ్ చిత్తూరు జిల్లా కార్యాలయంలో జనవరి 18న రాష్ట్ర జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాధారణ నిరసన కార్యక్రమం చేయడానికి కూడా వీలులేని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క కనీసకు హక్కుల్ని కూడా ప్రభుత్వ నెరవేర్చడం లేదని విమర్శించారు.

ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగ హక్కుల్ని కోసం నిలబడి మనతో కలిసి పోరాటాలు చేసే వారు,ఉద్యమ అభ్యర్థులు అయిన తూర్పు రాయలసీమ టీచర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.బాబు రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి అలాగే ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ అభ్యర్థి కె రమాప్రభ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులను , గ్రాడ్యుయేట్లందరిని కోరుతున్నామని తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ అని ఖచ్చితంగా అమలు చేయాల్సిందే డిమాండ్ చేశారు.పి ఎఫ్, ఏపీజిఎల్ఐ 1800 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యూటీఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రఘుపతి రెడ్డి మాట్లాడుతూ బకాయిగా ఉన్న రెండు డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి రమణ, నాయకులు పి ఆర్ మునిరత్నం, రెహానా బేగం, ప్రసన్న కుమార్, కె ఎస్ బి సూర్య ప్రకాష్, కత్తి శేఖర్, కృష్ణ మూర్తి, సిపి ప్రకాష్, గాలి సురేష్, దక్షిణామూర్తి, మణిగండన్, ఎస్ పి బాషా, ఎం వి రమణ తది తరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

### పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఏ.పి.జిల్.ఐ,సరెండర్ లీవ్, కరువు భత్యం బకాయిలను వెంటనే మంజూరు చేయాలి

యు.టీ.ఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు పి వి ప్రసాద్ అధ్యక్షతన స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి, జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి.వి.ప్రసాద్, జె.సుధాకర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఆర్థిక బకాయిలు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా సహా ధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, మిగతా జిల్లా కార్యదర్శులు సత్య ప్రకాశం,రామ్ మోహన్, బాబా ఫక్రుద్దిన్,నాగ స్వామి నాయక్,కిషోర్,రామ కృష్ణ దు, బాలాజీ రావు, ఆడిట్ కమిటి సభ్యులు దస్తగిరి, షంశుర్ వివిధ మండ లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్స్ హాజరు అయ్యారు.

### ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు సమంజసం కాదు

నంద్యాల జూపాడుబంగ్లా మండలం చాబోలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల అభ్యసన స్థాయి సరిగా లేవని ఒక ఉపాధ్యాయుడికి, అస్వస్థత కారణంగా ఒక ఉపాధ్యాయుడు సెలవు పెడితే ఉద్దేశ పూర్వకంగా సెలవు పెట్టాడని ఇద్దరికీ షోకాజు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి. ప్రసాదు, జె.సుధాకర్‌లు ఖండించారు.

**అనంతపురం**

### సిపిఎస్ రద్దుకు పోరాటం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకొచ్చిన సిపిఎస్‌ను రద్దు చేసేంత వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులను కలుపుకుని యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. జనవరి 18న అనంతపురం జిల్లా కేంద్రంలోని యాదవ కళ్యాణమండపంలో యుటిఎఫ్ పశ్చిమ రాయలసీమ జిల్లాలు కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఓపీఎస్‌కు ప్రత్యామ్నాయం సిపిఎస్ అని చెబుతోందన్నారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్ అమలు చేయాల్సిందే అన్నారు. సిపిఎస్ అంతం యుటిఎఫ్ పంతంగా పోరాడుతామన్నారు.

మార్చిలో జరిగే పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రెండు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, నాగమణి, కోటేశ్వరప్ప, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఆరు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, జబీర్, మహేష్ బాబు, పివి.ప్రసాద్, సుధాకర్, ఎల్లప్ప, జయరాజు, గోవిందరాజులు, లింగమయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

### పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం

యుటిఎఫ్ జిల్లా విస్తృత కార్యవర్గం ధర్మవరంలో ఎన్జీవో హోంలో జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ విలువైన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, లౌకిక విధానం ప్రమాదంలో పడ్డాయని అలాగే ప్రజాతంత్ర హక్కులు, ప్రశ్నించే తత్వం స్వేచ్ఛగా ప్రదర్శన లు చేయకుండా నిషేధం, సాధారణ నిరసనని సైతం తెలియజేసే ప్రజాస్వామ్య వాతావరణం కూడా లేని పరిస్థితులు ఈరోజు ఉన్నాయని తెలిపారు. ప్రజాతంత్ర హక్కులని కాపాడుకోవడం కోసం పిడిఎఫ్, యూటీఎఫ్, ప్రజాసంఘాలు నిలబెట్టిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ అభ్యర్థి పి. బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఎం.వెంకటేశ్వరరెడ్డి, పశ్చిమ రాయలసీమ టీచర్ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి,గ్రాడ్యుయేట్ అభ్యర్థి పి.నాగరాజు, ఉత్తరాంధ్ర లో గ్రాడ్యుయేట్ కె. రమాప్రభ గార్లకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు.

యూటీఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శులు ఎస్.జయచంద్రారెడ్డి, కె.నాగేంద్ర, జె.వి.వి.నాయకులు ఆదిశేషులు, యూ.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.భూతన్న,సహాధ్యక్షులు జి. హెచ్.బాబు,కోశాధికారి ఎం.సుధాకర్,జిల్లా కార్యదర్శులు సి.తాహెర్ వలి, డి.శ్రీనివాసులు, ఈ.నారయణ స్వామి,ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.ఆంజినేయులు,రామకృష్ణ నాయక్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**సిఎఫ్ఎంఎస్‌కు రెండు అంచల భద్రత**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Finance Department - Information Security - Adoption of Two-Factor authentication - Orders – Issued

**FINANCE (BUDGET.II) DEPARTMENT**

**G.O.Ms.No.7 Dated:11-01-2023**

**Read the following:-**

1. G.O.Ms.No.192, Fin.(IT) Department, dated 07-10-2016.
2. RBI/2020-21/74 DoS.CO.CSITE.SEC.No.1852/31-01-015/2020-21
3. FIN02-18069/7/2023-H-SEC-DTA( (efile No 1958605), Dated 10-01-2022

***

**ORDER**

The Government of Andhra Pradesh has adopted information technology (IT) for good governance & effective delivery of services to the citizens.

2. In the reference 1st read above, orders were issued implementing Comprehensive Financial Management System (CFMS) encompassing Budget/HR/Works/ Cash/Debt Management/ etc.
3. The CFMS has created a digital platform, which is public-facing, & therefore is exposed to cyber security risks, which have proliferated in the recent past.
4. Duly considering the aforementioned risks, the Reserve Bank of India, has also in the reference 2nd read above, issued the Master Direction on Digital Payment Security Controls.
5. To mitigate the cyber-security risk in the digital financial environment of the State, the Director of Treasuries & Accounts, in the reference 3rd read above, has proposed the adoption of the additional security layer of two-factor authentication in CFMS transactions to protect the interest of the citizens & the employees.
6. The Government, after careful examination of the aforementioned proposal, hereby issued the following orders.
   a) Two-factor authentication is mandatory for accessing CFMS/HERB applications.
   b) All Employees/Pensioners/Persons having a CFMS ID shall link their respective CFMS ID with their Aadhaar & mobile for availing Government & employee services securely.
   c) One Time Password (OTP) on an Aadhaar-linked mobile number is made mandatory for secure login/ delivery of CFMS/HERB services.
7. The Director of Treasuries & Accounts, shall implement the above orders as per the following timelines.

| Action Item | Nodal Officers | Timeline |
|---|---|---|
| DDs/STOs Workshop on e-KYC authentication process | DTA& PAO | 12-01-2023 FN |
| DDOs Workshop on e-KYC authentication process | DTA& PAO | 12-01-2023 AN |
| Verification of Aadhaar/Aadhaar-linked mobile numbers through e-KYC authentication of all DDOs | STOs | 13-01-2023 |
| Verification of Aadhaar/Aadhaar-linked mobile numbers through e-KYC authentication of all other users (employees/pensioners/persons). | DDOs | By 20-01-2023 |

8. The user manual is made available & can be accessed at https://herb.apcfss.in/gos.
9. The DTA, PAO & the CEO, APCFSS shall implement the above orders in coordination with their stakeholders viz. Secretaries to the Government, HODs & the District Collectors, as per the above timelines.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RAWAT**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

***

**స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన ఎస్‌జిటిలకు అలవెన్స్**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**SCHOOL EDUCATION (SERVICES.II) DEPARTMENT**

**Memo.No.1954884/Services.II/A.2/2023 Dt.10.01.2023**

**Sub:** SE - Providing subject teachers in all the schools mentioned in G.O. 117 dated 10.06.2022 and 128 dated 13.07.2022, by manning (5,809) vacant school assistant posts through eligible and senior SGTs, by providing Subject Teacher Allowance@ Rs. 2,500 per month -Reg.

**Ref:** From the CSE No. ESE02-14028/1/2022-E-VI-Part(2), Computer No.1954884.

***

The attention of the Commissioner of School Education, is invited to the reference cited, wherein he has submitted proposal to fill the vacant posts of 2,095 School Assistants with qualified SGTs.

2. It was further brought to the notice of the Govt. that earlier approval of Government of filling up of 3,714 posts of School Assistants through promotion of eligible and qualified senior SGTs have not been completed because of court order.

The main purpose of giving earlier permission as well as the proposed permission is to ensure that the government has sufficient number of subject teachers in all schools as mentioned in G.O. 117 and G.O. 128.

3. Keeping above in mind, Government, after careful examination, hereby accord permission to the Commissioner of School Education, to man the 5,809

(3,714 + 2,095 ) vacant school assistant posts by eligible and senior SGT teachers, by providing Subject Teacher Allowance @ Rs. 2,500 per month, till the promotions are given as per directions given by the court in the pending writ petitions. This will not only ensure that the mandate of the Government of providing subject teachers to all the above stated schools is filled up, but it will also motivate the teachers as these SGT teachers will be able to differentiate themselves with the normal SGT teachers as SGT teacher with Subject Teacher Allowance.

4. The Commissioner of School Education, is therefore, requested to take further necessary action accordingly, in this matter and ensure that all 5,809 posts mentioned above are manned by eligible and senior SGT teachers by 12.01 .2023.

**PRAVEEN PRAKASH**
Principal Secretary To Government

***

**డిడిఓ / ఎస్‌టిఓలకు విధుల వికేంద్రీకరణ**

**GOVERNMENT OF ANDHRAPRADESH**

**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS**

**Memo.No.FIN02-15/26/2022-E SEC-DTA** **Dt.13/01/2023**

**Sub:** PS-DTA- Decentralization of certain activities from APCFSS to DDOs/STOs Intimation -Reg.

**Ref:** G.O.Ms.No.80, Finance(Budget.II-IT, FD,CFMS and codifications) department Dt.12.10.2021.

***

Attention of all the Deputy Directors of District Treasuries in the State is invited to the subject cited.

In the reference cited, Government have issued orders decentralizing certain activities from APCFSS to the DTA / DWA / PAO besides appointing them as Ex-Offcio Project Directors of APCFSS. As part of decentralization the following activities enclosed to this memo are decentralized to DDO/STO level.

All the DTAOs are therefore requested to create awareness among the DDOs regarding decentralized activities. Apart from the above issues, suggestions are welcomed relating to Decentralization of CFMS activities.

**Encl:** 1. List of Activities Decentralized to DDO level
2. List of Activities Decentralized to STO level

**N. Mohana Rao**
Director

***

| Sl.No | Decentralised Activities | | Type of Service | Remarks |
|---|---|---|---|---|
| 1 | Create / Change - III Party Vendor Master Data | Account Number Corrections | Modification / deletion of Bank Account Numbers | Functioning at DDO Level |
| 2 | | Account Number adding | Adding of Bank account | Functioning at DDO Level |
| 3 | | IFSC Change | Change of IFS Code | Functioning at DDO Level |
| 4 | | DDO Vendor Creation | Creation of DDO-Vendor creation | Functioning at DDO Level |
| 5 | | Aadhaar Corrections | Corrections in Aadhaar Number | Functioning at DDO Level |
| 6 | | GSTIN Issues | Modification of GSTIN ID | Functioning at DDO Level |
| 7 | | GSTIN Issues | Adding of GSTIN ID | Functioning at DDO Level |
| 8 | | PAN Corrections | Corrections in PAN | Functioning at DDO Level |
| 9 | | Vendor Blocking Issues | Blocking of Vendor Codes | Functioning at DDO Level |
| 10 | | Name Corrections | Name correction against Vendor Code | Functioning at DDO Level |
| 11 | | Multiple Bank Accounts Adding Issues | Adding of multiple bank a/cs against one B.ID in Bulk mode | Functioning at DDO Level |
| 12 | | Vendor Creation | Vendor Creation | Functioning at DDO Level |
| 13 | | Vendor Creation (Bulk mode) | Vendor Creation (Bulk mode) | Functioning at DDO Level |
| 14 | PD Accounts - Allocation / Sanction Module issues | PD & Sanction Related Tiles | PD & Sanction Related Tiles | Functioning at DDO Level |
| 15 | | Sanction Order Cancellation Issues | Sanction Order Cancellation Issues | Functioning at DDO Level |
| 16 | | Functionality to submit CAB | Functionality to submit CAB | Functioning at DDO /STO Level |
| 17 | Employee Master data | Aadhar/PAN/APGLI/GPF corrections or changes | Aadhar/PAN/APGLI/GPF corrections or changes | Functioning at DDO Level |
| 18 | | Bank account number corrections or changes | Bank account number corrections or changes | Functioning at DDO Level |
| 19 | | DOB changes | DOB changes | Functioning at DDO Level |
| 20 | Interface Issues | Employee actions like T-Out, T-In, Re-Hire, Separation | Employee actions like T-Out, T-In, Re-Hire, Separation | Functioning at DDO Level |
| 21 | | Employee ID creation from hiring event tile | Employee ID creation from hiring event tile | Functioning at DDO Level |
| 22 | HRMS (Legacy system) | LTA mapping | LTA mapping | Functioning at DDO Level |
| 23 | | Retired employee arrears bill generation issues | Retired employee arrears bill generation issues | Functioning at DDO Level |
| 24 | Department / DDO / HOA mapping | DDO-HoA - Mapping | DDO_HOA mapping in case of NTC heads | Functioning at DDO Level |
| 25 | PD Accounts - Transfer / Position changes | PD Transfers / Promotions / FAC Changes | PD Transfers / Promotions / FAC Changes | Functioning at DDO Level |
| 26 | | ID Creation for New PD Employees | ID Creation for New PD Employees | Functioning at DDO Level |

| Sl.No | Decentralised Activities | | Type of Service | Remarks |
|---|---|---|---|---|
| 1 | Cadre Strength issues | New posts to be added | New posts to be added | Functioning at STO |
| 2 | | STO SLO confirmations | STO SLO confirmations | Functioning at STO |
| 3 | | Missing positions creation as per SLO cadre strength | Missing positions creation as per SLO cadre strength | Functioning at STO |
| 4 | PD Accounts - Allocation / Sanction Module issues | Closure of PD A/Cs by transfer of funds to another PD A/C | Closure of PD A/Cs by transfer of funds to another PD A/C | Functioning at TREASURY Level |
| 5 | Legacy Challan Upload | Legacy Challan Upload | Legacy Challan Upload | Functioning at TREASURY Level |
| 6 | Cadre Strength issues | New Org unit to be created | New Org unit to be created | Functioning at TREASURY Level |

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు




తూర్పుగోదావరి




కోనసీమ




భీమవరం



కృష్ణా







ఎన్.టి.ఆర్. విజయవాడ

## సావిత్రిబాయిపూలే జయంతి సభలు



శ్రీకాకుళం



ఎన్.టి.ఆర్.



కర్నూలు

## జిల్లా సమావేశాలు




నంద్యాల



రాయలసీమ



చిత్తూరు




ఏలూరు



ఎన్.టి.ఆర్




సిపిఎస్ రద్దుకై 5కె వాక్ - కడప

RNI : APMUL00457 VOL - 4 ISSUE - 02 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 15/02/2023 Date of Posting : 20,21/02/2023 Licence No.D/VJ/159/2021-23

# సిపిఎస్ రద్దుకై రాష్ట్రస్థాయి సంకల్పదీక్ష భగ్నాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రాలలో సంకల్పదీక్షలు


ఎన్.టి.ఆర్.


కర్నూలు


గుంటూరు


శ్రీకాకుళం


తూర్పుగోదావరి


కడప


కోనసీమ


తిరుపతి


కృష్ణా


అల్లూరి సీతారామరాజు


బాపట్ల


పల్నాడు


విశాఖ


అనంతపురం


పశ్చిమగోదావరి


ఏలూరు


పార్వతీపురం

TO

______________________________

______________________________

______________________________